# పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



16లో..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**
**కాటారం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన**
**పోషణ్ వాటిక పనుల పురోగతిపై ఆరా**
**కేజీబివి పాఠశాల సందర్శన**
**10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్**




వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 1, ఫిబ్రవరి 2024 16 పేజీలు


**ముగిసిన సర్పంచ్‌ల పదవికాలం**
**నేటి నుండి గ్రామాలకు అధికారుల పాలన**

# పదవులు పాయే.. అప్పులు మిగిలే...

- సర్పంచ్‌ల కుటుంబాలను నిండాముంచిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఏ చిన్న గ్రామపంచాయతీకి అయినా కోట్టలోనే పెండింగ్ బిల్లులు
- జర ఆదుకోండి... కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ సర్పంచ్‌ల విన్నపాలు





*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో ఆశలతో గ్రామాలను అభివృద్ధి చేస్తాయనే లక్ష్యంతో సర్పంచ్ ఎన్నికల్లో అప్పులు చేసి గెలిచిన సర్పంచ్‌లు అధికారాన్ని చేపట్టాక గత కేసిఆర్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయమని ఆదేశించడం గత ప్రభుత్వాన్ని నమ్మి గ్రామాభివృద్ధి పనుల కోసం ఇంటిల్లిపాది బంగారాన్ని సైతం అమ్మి వర్కులు చేసినప్పటికి అట్టి బిల్లులు పెండింగ్ పడగా తెచ్చిన అప్పులకు మిత్తీలతో రెట్టింపు అవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడిన విషయం విధీతమే. గత అసెంబ్లీ ఎన్నికల ముందు సర్పంచ్‌ల మెడపై కత్తిపెట్టి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేకున్నా బలవంతంగా వర్క్ చేయాలని ఎమ్మెల్యే ఓట్ల కోసం రాజకీయ లబ్ధికోసం ఎమ్మెల్యేలు వర్క్ ఆర్డర్లు ఇచ్చి గ్రామాలలో 50లక్షల నుండి రెండు కోట్ల మేరా పనులు చేయించారు. సర్పంచ్‌లు ఉరుకుల పరుగులతో పనులు చేసినప్పటికి బిల్లులు రాక కార్యాలయాల చుట్టు అధికారుల చుట్టు, ఎమ్మెల్యేల చుట్టు తిరిగి వేసారి కృంగిపోతున్న నేపథ్యంలోనే తమ ఐదు సంవత్సరాల పదవికాలం జనవరి 31తో పూర్తికావడం తెలంగాణ రాష్ట్రంలో నూతంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌ల స్థానంలో అధికారులను నియమించి ఉత్తర్వులు జారీ చేయడంతో పదవులు పాయే అప్పుల పాలయ్యామని మాజీ సర్పంచ్‌ల కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు వారి బిల్లులు ఆగకుండా చూసుకున్నారు కానీ సర్పంచ్‌లను మహా ఇబ్బందులు పెట్టారని చిన్న గ్రామ పంచాయతీ 50లక్షల నుండి మేజర్ గ్రామపంచాయతీ 2, 3 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో తమ బిల్లులు ఇప్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సర్పంచ్‌ల బాదలు ఎమ్మెల్యేలకు ఏకరువు పెట్టుతుండటంతో ఇప్పటికే అప్పుల పాలు చేసిన గత ప్రభుత్వాన్ని నిలదీయకుండా తమతో గోడు

వివరాలు 2లో..

# మేడారం భక్తుల ఆరోగ్యమే లక్ష్యంగా పనులు

8 పేజీలో

**జంపన్నవాగు గద్దెల ప్రాంగణం జాతర పరిసరాలు**
**8 టీంలుగా ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పనుల పరిశీలన**
**ముమ్మరంగా సాగుతున్న పారుశుద్ధ్య పనులు**
**డీపీవో వెంకయ్య జాతరలోనే మకాం వేసి పనుల పర్యవేక్షణ**
**పారిశుద్ధ్య పనులు బేష్‌గా ఉన్నాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంస**

*మేడారం, ప్రభాతవార్త :*

మహా జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు వస్తున్నందున జాతర ప్రాంగ ణంలో ఎలాంటి చెత్తా చెదారం లేకుండా భక్తులు ఆరోగ్యంగా ఉండేందుకు పనులు చేపడుతున్నారు. గతంలో కంటే ఈ సారి పనులు మెరుగ్గా ఉన్నాయని



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

9లో...



కలెక్టర్ సిక్తాపట్నాయక్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హనుమకొండ జిల్లా పరకాలలోని సామాజిక వైద్యశాల(సీహెచ్‌సీ)ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీమెచ్‌సిలోని ఓపీ, ఐపీ, పేషంట్స్ వార్డు, ఫార్మసీ, ల్యాబ్, ప్రసూతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి సంబందించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అదేవిధంగా

# మావోల... టెక్నాలజీ

**దండకారణ్యంలో డంపర్‌లు**
**టెర్రరీస్టుల తరహాలో స్థావరాలు**
**ఇంద్రావతి నది అడ్డంగా సొరంగ నిర్మాణం**
**చేధించిన భద్రతా బలగాలు**
**నివ్వరపోయిన నిఘా వ్యవస్థ**

*వెంకటాపురం, ప్రభాతవార్త :*

దండ కారణ్యంలో మావోయిస్టు ఉద్య మంలో రోజు రోజుకు ఎదుర వుతున్న సవాళ్ళను అధిగ మించేందుకు ఎప్పటి కప్పుడు కొత్త ఒరవడికి (నయా టెక్నాలజీ) శ్రీకారం చుడు తున్నారు.



దండ కారణ్యంలో డంపర్‌లు

2లో..

# పదవులు పాయే.. అప్పులు మిగిలే..!

**మొదటి పేజీ తరువాయి**

వెల్లబోసుకుంటే తాము ఏం చేయాలో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళుతామని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ శాసన సభ్యులు సర్పంచ్‌ల వ్యధలను విని సముదాయిస్తున్నారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా అందులో 10 నియోజకవర్గాలలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండగా రెండు నియోజకవార్గాల్లో సైతం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వారికి సైతం సర్పంచ్‌ల నుండి ఇదే సమస్య ఎదుర వుతుంది.

**అప్పుల్లో కూరుకుపోయాం... మమ్మల్ని ఆదుకోండి....**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో తమ పెండింగ్ బిల్లుల కోసమైనా గ్రామాల అభివృద్ధి కోసమైనా తమ పదవికాలాన్ని ఆరు నెలలు పొడిగించాలని విజ్ఞప్తి చేసిన విషయం విధితమే. గత ప్రభుత్వం చేసినటువంటి నిర్వాహకాన్ని నెమరువేసుకుంటూ సొంత పార్టీ అయిన బిఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్‌లు గత ప్రభుత్వ ఎమ్మెల్యేలపై మాజీ సీఎం కేసిఆర్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. నేటి నుండి గ్రామాలలో కార్యదర్శుల పాలన అమల్లోకి వచ్చింది. ప్రస్తుత సర్పంచ్‌లు మాజీలుగా మారారు. వారి ఆశలన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపైన్నే వారి కుటుంబాలు సైతం ఆధారపడి ఉన్నారు. కాగా ప్రస్తుత ఎమ్మెల్యేలు గత ప్రభుత్వం 16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని ఆ అప్పులు తీర్చడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణలో ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దశల వారిగా ఆరు గ్యారంటీలను అమలువరుస్తుంది. ఓ వైపు అప్పులు ఉండగా మరోవైపు అభివృద్ధిపై దృష్టి సారించి ఆరు గ్యారంటీల అమలు కోసం పారదర్శకమైన ప్రజాపాలనను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తుంది. గత ప్రభుత్వ పెద్దలను దృష్టిలో పెట్టుకోకుండా సామాన్య కుటుంబాల నుంచి సర్పంచ్‌లుగా ఉన్న తమకు పెండింగ్ బిల్లులను ఇప్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ సర్పంచ్‌లు కోరుతున్నారు.

# బిల్ట్ పరిస్థితిపై ఆరా

**బిల్ట్ భూములను పరిశీలించిన కలెక్టర్**

**బిల్ట్, ఇంటెక్వెల్, కాలనీ, స్కూల్‌ను పరిశీలించారు**

**పాల్గొన్న ఫిన్‌క్విస్ట్ అధికారులు**

*మంగపేట జనవరి31, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం



బిల్ట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీ లించారు. బిల్ట్ ఫ్యాక్టరీలో ఉన్న భూములను, బిల్ట్ ఆధ్వర్యంలో ఉన్న ఇంటెక్వెల్, కాలనీ, కాలనీలోని స్కూల్‌ను కలెక్టర్ పరిశీలించారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డితో సంబందిత అధికారులు సమావేశమై బిల్ట్ పున ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి పూర్తి



స్థాయిలో సహకారం ఉంటుందని చెప్పడంతో ఫిన్‌క్విస్ట్ వారు పనులను వేగం పెంచారు. బుధ వారం జిల్లా కలెక్టర్ కమలాపురం బిల్ట్‌ను పరిశీ లించారు. బిల్ట్‌ను ఏర్పాటు చేసిన సమ యంలో గతంలో ప్రభుత్వం ఎంత కేటా యించారు ఇప్పుడు ఎంత ఉంది ఏమైనా ఆక్రమణకు గురైందా ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయని కలెక్టర్ ఆరా తీశారు. అక్కడ నుండి ఇంటెక్వెల్‌ను పరిశీ లించారు. ఇక్కడి నుండి బిల్ట్‌కు ఏవిధంగా నీటి సరఫరా జరుగుతుంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ఏమైనా బిల్ట్ భూములు ఆక్రమనకు గురయ్యాయా అని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి బిల్ట్ ఆధీనంలో ఉన్న కాలనీకి వెళ్ళారు. అక్కడ ఉన్న క్వార్టర్స్‌ను పరిశీలించారు. అక్కడే బిల్ట్ ఆధ్వర్యంలో నడు స్తున్న స్కూల్‌ను పరిశీ లించారు అక్కడ ఉన్న విద్యా ర్థులను సమస్య లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం బిల్ట్ ఏడీఎం బ్లాక్‌లో ఫిన్‌క్విస్ట్, రెవెన్యూ అధికా రులతో సమావేశాన్ని నిర్వహించారు. బిల్ట్ ఆధ్వర్యంలో ఎన్ని ఎకరాల భూమి ఉంది. ఉన్న భూమి ఏమైనా ఆక్రమణకు గురైందా, సక్రమంగానే ఉందా అనే దానిపై



సంబందిత అధికా రులను అడిగి తెలుసు కున్నారు. కమలా పురం నుండి భద్రాచలం వరకు పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభు త్వం ఉన్నట్లు సమాచారం. దీనికి అను గుణంగానే బిల్ట్‌ను జిల్లా కలెక్టర్ సంద ర్శించినట్లు సమాచారం.

# బాలకార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి గొడ్డలిపెట్టు

**మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు**

**జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్**

*ఏటూర్‌నాగారం, జనవరి 31, ప్రభాతవార్త:*

బాలల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి గొడ్డలి పెట్టని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ అన్నారు. బుధవారం బాల ల సంక్షేమ సమితి ప్రత్యేకంగా ఏటూర్ నాగా రంలో బేంచ్ నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా భూ యజమానులకు, ముఠా మేస్త్రిలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వ హించి అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం,



కన్నాయి గూడెం, ఏటూర్‌నాగారం, మంగపేట మండలాల్లో మిర్చి తోటల్లో 14 సంవత్సరాలు నిండని బాలలను మిర్చి ఏరడానికి పెట్టు కుంటు న్నారనే సమాచారం అందడంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ములుగు చైల్డ్ హెల్ప్‌లైన్ మరి యు సిసిఐ ల సిబ్బంది గత మూడు రోజు లుగా రెస్క్యూ నిర్వహించి పైన తెలిపిన మండలాల్లో పనిచేస్తున్న 80 మంది బాలలతో పనలు చేయిస్తున్నట్లు గుర్తిం చడం జరి గిందన్నారు. 2016ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎవరైనా పనుల్లో పెట్టుకోర్దని, అలాగే 15 నుండి 18 లోపు పిల్లలను ప్రమాద కరమైన పనుల్లో పెట్టుకోరాదని నిబంధనలు మీరి ఇటువంటి చర్య లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్, ఏటూర్‌నాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వి. హేమలతలు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసినా, చేసుకున్నా, ప్రోత్సహించినా వారికి 2 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 1లక్ష జరిమానా విధించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ, సిబ్బంది జ్యోతి, సుమన్ రాజు, సిహెచ్ఎల్ కో ఆర్డినేటర్ నరేష్, సిబ్బంది విక్రమ్, ఎస్. గీత, వి. సుదర్శన్, వై. చంటి, సిబియ్యాసి డిఇవో వి. భీమా, బాల సదనం, సిబ్బంది సంధ్యారాణి, ఐదు మండలాలకు చెందిన భూ యజమానులు, ముఠా మేస్త్రిలు పాల్గొన్నారు.

# ఇంచార్జీ డీఈఓను కలిసిన ఎస్టీయు

*ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎఫ్ఏసీ ఇంచార్జిగా నియమితులైన అబ్దుల్ హై బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లా ఎస్టీయు అధ్యక్షులు శిరువ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్ల మధుసుదన్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు డీఈఓకు ములుగు జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్ర మంలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షుడు మూడ్ కిషన్ సింగ్, వెంకటాపూర్, గోవిందరావుపేట మండల బాధ్యలు జన్ను శ్యాంసన్, కార్యవర్గ సభ్యులు లకావత్ బాలాజీ పాల్గొడం జరిగింది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఐనవోలు,ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన అలుగునూరి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.కాగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అ ధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరా మర్శించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ మండల నాయకులు కొత్తూరి సునీల్, రహీమ్‌పాషా, గ్యాదరి భాస్కర్,గడ్డం శ్రీనివాస్,కొత్తూరి ప్రతాప్,బొల్లెపల్లి సంపత్, తాటికాయల బాబు,కొండేటి శ్రీను,బరిగెల రాజయ్య,కొత్తూరి ఆనందం తదితరులు ఉన్నారు.

# మావోల టెక్నాలజీ

*వెంకటాపురం, ప్రభాతవార్త*

దండకారణ్యంలో మావోయిస్టు ఉద్యమంలో రోజు రోజుకు ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు ఎప్పటికప్పుడు కొత్త ఒరవడికి (నయా టెక్నాలజీ) శ్రీకారం చుడుతున్నారు. చత్తీస్‌ఘడ్‌లో పట్టుకోసం నిరంతరం పోరాడుతూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న క్రమంలో భద్రత బలగాల నుండి ఎదురవుతున్న సవాళ్ళను అధిగమనించేందుకు ఎప్పటికప్పుడు తమ పందా మార్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా భద్రత మెరుపు దాడులే లక్ష్యంగా చేసుకుని దండకారణ్యంలో అక్కడక్క బంకర్లు (సొరంగాలు) తవ్వినట్లు తెలుస్తుంది. తాజాగా బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నదికి సమీపంలో మావోయిస్టులు తవ్విన బారీ బంకర్‌ను భద్రత బలగాలు కనుగొన్నాయి.

**-దండకారణ్యంలో దంపర్‌లు**

సైనికులు నుండి ఎటువంటి ప్రమాదం వాటిళ్ళకుండా నిఘా కంటికి కనపడకుండా ఉండేందుకు టెర్రరీస్టులు తలదాచుకునేందుకు సరిహద్దు ప్రాంతాలలో భారీ బంకర్‌లు (సొరంగాలు) తవ్వి అందులో తలదాచుకోవడం ఇదే మొదటిసారిగా వింటున్నాం. మావోయిస్టులు సైతం దండకారణ్యంలో సొరంగాలు తవ్విన విషయం ఒక్కసారిగా బాహ్య ప్రపంచానికి తెలియడంతో నిఘా వ్యవస్థతో పాటు యావత్ ప్రజానీకం ఉలికిపాటుకు గురైంది. దండకారణ్యంలో మావోయిస్టులు తవ్విన సొరంగం కిలో మీటర్ పొడువునా గాలి వెలుతూరు వచ్చే విధంగా టెక్నాలజీ ఉపయోగించి నిర్మాణం చేపట్టడంతో ఆశ్చర్యానికి గురైన కేంద్ర రాష్ట్రాల ఇంటెలిజెన్స్ వ్యవస్థ అసలు ఇప్పుడు ఇటువంటి సొరంగాలు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఎన్ని ఉండి ఉంటాయా అన్న సందేహాలు వ్యక్తం చేస్తుంది.

**-టెర్రరీస్టుల తరహాలో దంపర్లు**

ఇంద్రావతి నదికి సమీపంలో మావోయిస్టులు తవ్విన దంపర్ టెర్రరీస్టుల స్థావరాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉండటం మొత్తం భద్రతా వ్యవస్థే నివ్వెరపోయింది. ఇప్పటికే మావోయిస్టులు లేటెస్టు టెక్నాలజీని ఉపయోగించి మెరుపు దాడులకు పాల్పడుతున్నారు. ఇటీవల ధర్మారం బేస్ క్యాంపు పై రాకెట్ లాంఛర్‌లతో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. మావోయిస్టులకు పెద్ద మొత్తంలో ఆయుధ సామాగ్రి ఎలా అందుతుంది అన్నది నేటికి నిఘా వ్యవస్థ చేదించలేకపోయింది. కిలోమీటర్ సొరంగం తవ్వాలంటే మనుషుల వల్ల కాని పని అయితే మిషన్ సహాయంతోనే ఆ పనులు చేసారా.. అయితే వారికి మిషనరీ ఎక్కడ నుండి వచ్చింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే అవి దండకారణ్యంలో ఉన్నాయా.? లేక రహదారి పనులకు ఉపయోగించే వాటితో సొరంగాలు తవ్వరా.? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఆయా కోణాల్లో విచారిస్తున్నట్లు వినికిడి తెలిసింది.

**-సొరంగ మార్గాన్ని చేదించిన భద్రతా బలగాలు**

ఇంద్రావతి నద సమీపంలో మావోయిస్టులు తవ్విన భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు కనుగొన్నాయి. అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా చేసుకొని కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు ఓ ప్రాంతంలో చెక్కలు అమర్చి పైన మట్టిపోసిన ప్రాంతాన్ని గమనించారు. వాటిని తొలగించి చూడగా భారీ సొరంగం బయటపడింది. అందులోకి భద్రతా బలగాలు ప్రవేశించి పరిశీలించారు. ఆ సమయంలో అందులో

**ఎవరూలేకపోవడం గమనార్హం.**

ఆయుధ సంపత్తి భద్రత దాడుల కోసమే సొరంగ నిర్మాణం చేసి ఉంటారని భద్రత బలగాలు భావించాయి. మావోయిస్టులు తవ్విన సొరంగాన్ని ధ్వంసం చేసిన భద్రత బలగాలు దండకారణ్యంలో మావోయిస్టుల సొరంగ మార్గాలపై అన్వేషణ ప్రారంభించారు. దండకారణాన్ని షెల్టర్ జోన్‌గా భావించిన మావోయిస్టులు ఉద్యమంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకే ఈ తరహా పథకం రచించినట్లు తెలుస్తుంది.

# నేర ప్రవృత్తిని మార్చుకోని యెడల రౌడీషీట్

**- హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు**
**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు**
**- ప్రతి ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా**
**- పోలీస్ కమీషనర్ సునీల్‌దత్**





*క్రైమ్ ఖమ్మం, ప్రభాతవార్త జనవరి 31:* నేర ప్రవృత్తిని మార్చుకోని ఎడల రౌడీషీట్ తెరుస్తామని హద్దు మీరితే కఠిన చర్యలు



తప్పవపి జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ హెచ్చరించారు. బుధవారం ఖమ్మం టుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్‌ల్లో మార్పు కోసం వారితో అవగాహన ముఖాముఖి ములాఖత్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్కరినుంచి పూర్తి వివరాలు తెలుసుకొని ఎక్కడెక్కడో నివాసం ఉంటున్న సమాచారం వారు పనిచేస్తూ జీవిస్తున్న తీరుతెన్నులపై చర్చించామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిధంగా ప్రవర్తించిన హద్దు మీరినా కఠినంగా వ్యవహరిస్తామని నేర ప్రవృత్తిని వీడితే రౌడీషీట్ తొలగిస్తామని హితవు పలికారు. నేర ప్రవృత్తిని మార్చుకోవడానికి కౌన్సిలింగ్ మంచి అవకాశమని రౌడీషీట్ ఉన్న ప్రతి ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా బృందాలు వినియోగిస్తామన్నారు. ఒకవేళ నేర ప్రవృత్తిలో మార్పు లేకుంటే ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్టు కింద నమోదు చేయడంతో పాటు గతంలో నేరాలకు పాల్పడిన నేర స్వభావం కలిగినవారు. నేర ప్రవృత్తిని వీడాలన్నారు. కాదని ఎవరైనా నేరాలకు పాల్పడితే సమాజంలో చెడు ప్రవర్తనతో పాటు మంచి ప్రవర్తనతో నడవడికతో ముందుకు కొనసాగాలని ఎక్కడైనా రౌడీషీటర్‌లు నేరస్తులు ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు , రియలక్టర్లు పై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో జరిగిని నేరాల్లో ఎక్కువమంది రౌడీషీటర్లే నిందితులుగా ఉంటున్నారని సివిల్ కేసుల్లో జోక్యం చేసుకుని దాడులకు పాల్పడుతున్నట్లు వివరించారు. పోలీసు రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడానికి ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతోఉన్నటువంటి పాత నేరస్తుల ఒక్కొక్కరి కేసు డైరీని పరిశీలించి వారి మీద మోపిన రౌడీషీట్‌ను తొలగించడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేసే ఆకతాయిల పట్ల కఠినంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిపి యస్‌వి హరికృష్ణ , సీఐ బి బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.

# భారీ వాహనాలు తరలిస్తున్న దొంగల పట్టివేత

*క్రైమ్ ఖమ్మం, ప్రభాతవర్త జనవరి 31:* ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డునుండి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో దొంగిలించిన లారీని విక్రయించడానికి తరలిస్తుండగా పోలీసుల వాహన తనిఖీల్లో ఇద్దరు అనుమానితుల్ని అనుమానించి విచారించడంతో లారీని దొంగిలించినట్టుగా నిందితులు ఒప్పుకున్నట్లు నగర ఎసిపి ఎస్‌వి.హరికృష్ణ తెలిపారు. బుధవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 19వ తేదీన ఖమ్మం కాల్వోడ్డులో వున్న పాత నిమ్మకాయల మార్కెట్ ఎదురుగా నిలిపివున్న యండి.జోహార్ అనే వ్యక్తి కి చెందిన 10 టైర్ల లారీని గుర్తు తెలియని దొంగలు దొంగిలించడం జరిగింది అట్టి లారీని పోలీసులు చాకచక్యంతో నిఘా పెట్టడం వల్ల నిందితులు చిరంజీవి, ఎలీషాలను గుర్తించారు. ఇద్దరు నిందితులను పంచుల సమక్షంలో విచారణ అనంతరం లారీని తామే దొంగిలించి అతి తక్కువ ధర గుంటూరుకు చెందిన వ్యక్తికి రు.3 లక్షలకు విక్రయించడం జరిగింది. రు.2 లక్షలు వారిద్దరు సమానంగా పంచుకున్నట్లు వాస్తవాన్ని అంగీకరించారు. మరో లక్ష రూపాయలు లారీ అమ్మిన రు. 3లక్షల్లో రు. లక్ష ఖర్చు చేసినట్లు పోలీసుల ఎదుట జరిగిన వాస్తవాన్ని తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న 6.610 కేజీల గంజాయి పట్టివేత

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:* చెరువుమాధారం క్రాస్‌రోడ్ వద్ద బుధవారం అనుమానాస్పద స్థితిలో కన్పించిన ఒక వ్యక్తి బ్యాగ్ నందు ఆరు ప్యాకెట్లలో గల 6కేజీల 610 గ్రాముల గంజాయిని ఎక్సైజ్ పోలీసు అధికారులు పట్టుకున్నారు. భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు వయా కోదాడ మీదుగా అక్రమంగా ఒక వ్యక్తి గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ కే.పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు,



సిబ్బంది ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ అక్రమ రవాణాకు కారకుడైన పశ్చిమ బెంగాల్‌కు చెందిన జయదేబ్ సర్కార్ వద్ద గల బ్యాగ్‌ను వారు తనిఖీ చేయగా ఆరు గంజాయి ప్యాకెట్‌లు లభించాయి. అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న జయదేబ్ సర్కార్‌తో పాటు గంజాయి ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు స్దానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ కే.పోశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్దానిక ఎక్సైజ్ ఎస్సైలు పి.రాధాకృష్ణ, బి.శంకర్, హెడ్‌కానిస్టేబుల్ పి.శ్రీనివాస్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ జే.రామారావు, వి.వెంకటేశ్వర్లు, బి.హరీష్‌కుమార్, ఎస్.బలరామ్, పి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త, అధికారుల బృందం

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:* బుద్దారం, బైరవునిపల్లి గ్రామాలకు చెందిన ఆరెకట్ల గురునాథం, భాస్కరరావు, జిడుగు సాంభశివరావు వరి పొలాలను బుధవారం మధిర వ్యవసాయ పరిశోధనా కేంద్ర శాస్త్రవేత్త టి.భరత్‌కుమార్ ఆధ్వర్యంలో కూసుమంచి ఏడిప ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి బృందం సందర్శించి పరిశీలించారు. బుద్దారం గ్రామంకు చెందిన రైతులు ఆరెకట్ల గురునాథం, భాస్కరరావులతో పాటు మరి కొందరు రైతులు ప్రయివేట్ డీలర్ వద్ద అంకుర్ కంపెనీ శతాయం వెరైటీ వరి రకం నవంబర్ చివరి వారంలో నారుపోసి డిసెంబర్ చివరి వారంలో నాటు వేసారు. ఇప్పటి వరకు పంట కాలం 60-70రోజులు వ్యవధిలో ఉంది. వరి పంట ఎదగలేదని, కంకులు త్వరగా వచ్చాయని రైతులు చేసిన ఫిర్యాదు మేరకు వ్యవసాయ శాస్త్రవేత్త టి.భరత్‌కుమార్ పంట పొలాలను పరిశీలించారు. పంట కాలం 100-110 రోజుల వ్యవధి అని, 60-70 రోజుల వ్యవధిలో కంకులు వచ్చినా ఫర్వాలేదని ఆయన చెప్పారు. దిగుబడి బాగానే వస్తుందన్నారు. తక్కువ రోజుల పంట వలన పిలకల దిశ తగ్గి కంకులు త్వరగా వస్తాయని దిగుబడి తేడా ఉండదని ఆయన చెప్పారు. కొత్త రకాలు పంటగా వేసుకునేటప్పుడు ఎక్కువ ఎకరాలలో కాకుండా తక్కువ ఎకరాలలో వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

## నేరాలు-దారుణాలు

### పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*

మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన పిట్టల కీర్తన(20) అనే యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అదే గ్రామానికి చెందిన మద్ద రాకేష్ అనే వ్యక్తి ఇంట్లో నుండి వెళ్లిపోగా అతని తండ్రి కాటారం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసను నమోదు చేశాడు. యువతి సోదరుడు పిట్టల కిరణ్‌పై అనుమానం ఉందని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కొంతకాలం తరువాత తప్పిపోచిన రాకేష్ ఇంటికి వచ్చి కిరణ్‌కు ఎలాంటి సంబంధం లేదని విచారించగా తెలిపాడు. విషయాన్ని మనసులో పెట్టుకొని రాకేష్ తల్లి రాధ, రాకేష్ సోదరుడు సంతోష్‌లు ఇద్దరు కలిసి కీర్తనను వేధించగా తాను మనస్థాపం చెంది ఈనెల 29న ఇంట్లో వారు పనికి వెళ్లిన తరువాత గడ్డిమందు తాగినట్లు తెలిపారు. ఈమేరకు ఇట్టి ఫిర్యాదుపై కాటారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఆర్థిక ఇబ్బందులతో యువరైతు భూక్య మంగ్యా ఆత్మహత్య

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

మూటాపురం గ్రామంకు చెందిన యువరైతు భూక్య మంగ్యా (45) బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే భూక్య మంగ్యా ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వారు చెప్పారు. మృతుడు భూక్య మంగ్యాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్థిక అప్పుల ఇబ్బందుల వలన ఆత్మహత్యకు పాల్పడిన యువరైతు భూక్య మంగ్యా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

### కూలీల ఆటో బోల్తాన- 8 మందికి తీవ్ర గాయాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

పొలం పనులకు వెళుతున్న కూలీల ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో 8 మంది కూలీలకు గాయాలయ్యాయి.ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం మండలంలోని తుమ్మలగూడెం,అనంతారం గ్రామాలకు చెందిన రైతుకూలీలు పద్మాపురం గ్రామం వద్ద వరినాటు వేసేందుకు బుధవారం ఉదయం బయలుదేరగా.అనంతారం గ్రామం దాటగానే ఆటో అదుపు తప్పి బోల్తా పడింది.అక్కడే ఉన్న గ్రామస్తులు క్షతగాత్రులను కరకగూడెం ప్రభుత్వాసుత్రికి తరలించారు అక్కడ వారిని పరీక్షించిన వైద్యులు డా.కారం మధు మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఇదిలా ఉండగా..సామర్థ్యానికి మించి ఆటోలో కూలీలు ప్రయాణించడం వల్లే ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టిందని స్థానికులు చెబున్నారు..

### మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

*వైరా ఏసిపికి వినతిపత్రం అందజేత*

వైరా,జనవరి31,ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారుల జేఏసి వైరా ఆధ్వర్యంలో వైరాలో అర్బన్, రూరల్ ట్రాఫిక్ మహిళా పోలీస్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని, పోలీస్ సిబ్బందిని, కొరత లేకుండా భర్తీ చేయాలని, ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని, పెరుగుతున్న నగరానికి అనుగుణంగా పోలీస్ సేవలు విస్తృతం చేయాలని కోరుతూ వైరా ఏసిపికి మెమెరాండం ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ఇంకా అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఉద్యమ జేఏసి నాయకులు పూర్ణకంటి రామారావు, ఒర్సు శ్రీనివాసరావు, కంకణాల అర్జున్‌రావు, సంపసాల వరదరాజు, యలదండి బాబు, నల్లగట్ల బాబు, భూక్యా వెంకన్న, ఉద్యమకారులు పాల్గొన్నారు.



# సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

### -పలు అభివృద్ధి సమస్యలపై తీర్మాణం

**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త**

మండలంలోని ఆయా శాఖలలో గల సమస్యలపై ప్రజాప్రతినిధులు గళమెత్తారు. కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందరింలో బుధవారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అటవీశాఖ కార్యాలయం నుండి అటవీ శాఖ రేంజ్ అధికారి రావాల్సి ఉండగా కంటితుడుపుగా సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అవుతూ సిబ్బందిని పంపడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేసి తీర్మాణం చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదికను పంపివ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏఈ సమస్యల పట్ల సరైన స్పందన లేకుండా జవాబుదారీతనం వ్యవహరించడం లేదన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారుల మీటర్లకు అధిక బిల్లులు వస్తున్నాయని, వాటిని పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు.



చిదనేపల్లి గ్రామ పంచాయతీలో విద్యుత్ సమస్య ఉందని సర్పంచ్ అంతర్గాం రాజమౌళి సభ దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరించాలని సభలో వెల్లడించారు. ఐసిడిఎస్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంచి పోషకాహారాన్ని అందించాలని, అదేవిధంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని అన్నారు. గతంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వర్తించిన డాక్టర్ రామారావు నిధుల దుర్వినియోగానికి పాల్పడిన విషయంలో విజిలెన్స్ ఎంక్వాయిరీ వేయాలని తీర్మాణించారు. ఇరిగేషన్ శాఖలో సిబ్బంది కొరత ఉందని, రెగ్యూలర్ సిబ్బంది లేక అనేక పనుల భారం అవుతుందని ఇరిగేషన్ అధికారులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామాల్లోని చెరువుల మానిటరింగ్ విషయాల్లో అనేక ఇబ్బందులు ఉంటున్నాయని కావున ఇరిగేషన్ శాఖలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. త్రాగునీటి సరఫరా విషయంలో మిషన్ భగీరథ ద్వారా సర్పంచ్‌ల మెంటనెన్స్ ఫెండింగ్ బిల్లుల కోసం సఫరేట్ నిధులు ఉన్నాయని వారికి అందించాలని తెలిపారు. ఈసమావేశంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసీల్దార్ నాగరాజు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, మండల పరిషత్ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, యంపిటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యాభై మందికి తగ్గకుండా కూలీలు వచ్చేలా చూడాలి..

### -మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు

### -ఉపాధి సిబ్బందితో సమీక్షించిన యంపిడిఓ

**మహముత్తారం, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రతి గ్రామంలో రోజుకు 50మందికి తగ్గకుండా కూలీలు పనికి వచ్చేలా చూడాలని మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్‌లతో యంపిడిఓ సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో రోజుకు 50మంది కూలీలు తగ్గకుండా పనులకు వచ్చేలా చూడాలని తెలిపారు. నర్సరీలో మూడు రోజులలో విత్తనాలు నాటడం పూర్తి చేసి ప్రతి రోజు ఉదయం సాయంత్రం నీల్లు పట్టించాలని ఆదేశించారు. అలాగే ఎవరికైనా కూలీలకు కూలీ డబ్బులు రాకుంటే వెంటనే యంసిసిలో చూసి చెల్లింపు చేపించాలని చెప్పారు. టెక్నికల్ అసిస్టెంట్లు ప్రతి రోజూ సంబంధిత



పంచాయతీ కార్యదర్శితో నర్సరీ విజిట్ చేసి విజిటర్స్ రిజిష్టర్‌లో తగు సూచనలు, సలహాలు నమోదు చేయాలని చెప్పారు. ఈసమావేశంలో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస్ రావు, ఏపిఓ మోరె కుమారస్వామి, ఇంచార్జ్ ఈసీ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు సుష్మా, కళ్యాణీ, ప్రమీల, రవీందర్, శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్లు రాజ్ కుమార్, రమేష్‌లు పాల్గొన్నారు.

## గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త**



తెలంగాణ ట్రైబల్ వేల్ఫేర్ అప్‌గ్రేడ్ రెసిడెన్షియల్ కాటారం బాలికల కళశాలలో 7వ తరగతి చదువుతున్న ఐ.హర్షిత విద్యార్థిని కాంపిటీషన్ స్టేట్ లెవల్ ఇగ్నైట్ 'స్పెల్ బీ'లో మొదటి స్థానంలో గెలిచిన సందర్భంగా రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాద్ గురుకుల సెక్రటరీ చేతుల మీదుగా రూ.5,000/- నగదు బహుమతిని అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శైలజారాణి తెలిపారు. అంతేగాకుండా రిజినల్ లెవల్‌లో ఎర్న్ విల్ లర్న్‌లో భాగంగా సూపర్ స్టూడెంట్స్ ప్రోగ్రాంలో జూనియర్స్ నుండి మొదటి స్థానంలో ఏ.ప్రజ్ఞ, సీనియర్స్ నుండి మొదటి స్థానంలో కె.హరిప్రియ గెలుచుకున్నట్లు తెలిపారు. మన టీవి నిపుణ లైవ్ లెక్చరర్స్ ప్రోగ్రాంలో పాల్గొని చెరొక రూ.1500/- నగదును గెలుచుకున్నట్లు తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయిలో పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. అన్ని రంగాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శైలజారాణి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉత్తమ సర్పంచ్‌కి జాతీయ బిసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 31, ప్రభాతవార్త**

జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో మహదేవపూర్ గ్రామ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత శ్రీపతి బాపును ఘనంగా సన్మానం చేయడం జరిగిందని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మహదేవపూర్ సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ప్రజలకు ఏసమస్య వచ్చినా అందుబాటులో ఉంటే పలు సేవా కార్యక్రమాలు చేశారని, సర్పంచ్‌ల పదివీకాలం నేటితో ముగుస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సర్పంచ్ 10,000/-, ఉపసర్పంచ్ రూ.5,000/-, వార్డు సభ్యులకు రూ.2,000/-నెలసరి వేతనం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన సాహిత్య అకాడమీ అవార్డు సెలక్షన్ అధ్యక్షుడు తాటికొండ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కాటారం వార్త

## మండల పరిషత్‌లో సర్పంచ్‌లకు ఘన సన్మానం

**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త**



కాటారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచ్‌ల పదవికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్‌లుగా ఐదు సంవత్సరాలు పదవి బాధ్యతలు నిర్వహించి నేటితో పదవికాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లకు ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన సర్పంచ్‌లందరికీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, యంపిటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేగులగూడెం పంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు

**మహముత్తారం, జనవరి 31, ప్రభాతవార్త**



మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి బుధవారం ఆత్మీయ వీడ్కోలును నిర్వహించారు. రేగులగూడెం సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ కోట స్వామి, పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గనుపాక కిషోర్, పంచాయతీ సిబ్బంది సేవానాయక్, నరసయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైద్యురాలు డాక్టర్ మౌనికకు ఘన సన్మానం

**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త**



కాటారం మండల సమావేశ మందిరంలో ఉత్తమ వైద్యురాలుగా జిల్లా అధికారుల చేతులపై అవార్డు అందుకున్న కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనికను ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన అభినందిస్తూ ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, యంపిటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

## -మాపోరాటం కార్పొరేట్, మతోన్మాదుల మీదనే

ప్రభాతవార్త(ప్రతినిధి- హన్మకొండ:

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, కార్మిక, కర్షకుల ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న ప్రధాని మోదీని గద్దె దించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆలిండియా ప్రధాన కార్యదర్శి తపన్సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో సిఐటియు ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాల్లో భాగంగా పబ్లిక్ గార్డెన్లోని డాక్టర్ నేరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు ఫాతిమానగర్ బాలవికాసలో సిఐటియు ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరై తపన్సేన్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదిన్నరేండ్లుగా విద్వేష, మత రాజకీయాలు చేస్తుండడంతో దేశ ప్రజల జీవితాలు సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు.

ఫిబ్రవరి 18న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి....



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపుతామని హెచ్చరించడంలో భాగంగా ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని తపన్సేన్ కార్మికులను కోరారు. ఇందుకు లక్షలాది మంది కార్మికులకు, కర్షకులను సమీకరించి పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలన్నారు. ఈ సమ్మె విజయవంతానికి సీకెవిపిని ఓడించేలా పనిచేయాలన్నారు.

# కౌలు రైతులను ప్రభుత్వమే గుర్తించాలి

## - రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ

ప్రభాతవార్త(ప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్రంలో కౌలు రైతులను ప్రభుత్వమే గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండ హరిత కాకతీయలో హోటల్‌లో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు బాగం హేమంతరావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెట్టెం నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో పశ్య పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని మట్లాడుతూ కౌలు రైతులను గ్రామ సభల ద్వారా ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ కార్యాలయాలలో కౌలు రైతుల పేర్లు నమోదు చేయాలని, భూములు కలిగిన రైతులను విచారించి కౌలు చేస్తున్న రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వం వీటిని కౌలు రైతుల జీవనోపాధికి కార్డులుగా జారి చేసి సంవత్సరానికి రూ.12500 ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే విత్తనాలు, ఎరువులు, ఇతర




సబ్సిడీలు కూడా కౌలు రైతులకు అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులను సొసైటీలుగా గుర్తించి వారి సాధికారతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సదస్సులో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోప్పోజు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ మెడికల్ కాలేజ్ డిఎన్జీవో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రభాతవార్త- సుబేదారి:

కాకతీయ మెడికల్ కాలేజ్ టీఎన్జీవోస్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ హాజరైనారు. ఎన్నికల అధికారి ఐనవోలు యూనిట్ అధ్యక్షులు నవీన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు టిఎన్జీవోస్ యూనియన్ అనునిత్యం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికలైన కార్యవర్గం ఉద్యోగులకు అందుబాటులో ఉండాలని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు టీఎజ్జీవోస్ యూనియన్ మెంబర్షిప్ తీసుకోవాలని యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాకతీయ మెడికల్ కాలేజ్ యూనిట్ అధ్యక్షులుగా పి.సురేందర్, కార్యదర్శిగా అబ్బుల్ వాహబ్, కోశాధికారిగా కే.వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా బి.రాంప్రసాద్, ఉపాధ్యక్షులుగా శ్రీలత, తిరుపతి మనోజ్, సంయుక్త కార్యదర్శులుగా రమాదేవి, పావని, ముజాఫర్, ఎన్నికైనారు. వీరితో పాటు ఎన్నికైన మిగతా నూతన కార్యవర్గాన్ని జిల్లా టీఎజ్జీవోస్ కార్యవర్గం అభినందనలు తెలిపి



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, రామునాయక్, లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు రాజేష్‌ఖన్నా, మల్లేశం, మహబూబ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలి

ప్రభాతవార్త-సుబేదారి:

పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలని జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికకై ఆ జిల్లాల పరిధిలోని పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు.భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన ఫామ్ 18లో వివరములు నింపి దరఖాస్తు వెంట డిగ్రీ సర్టిఫికెట్ ప్రతి,ఓటర్ కార్డు ప్రతి, ఆధార్ కార్డు ప్రతి, పాస్పోర్ట్ సైజ్ ఫోటో అతికించి గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించి సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో 6వ తేదీ లోపు సమర్పించగలరు.అందరూ తప్పనిసరిగా కొత్తగా ఓటు నమోదు చేసకోవాలి.ఇంటర్ విద్యలోని ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు, లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, ఎయిడెడ్ కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ తమ ఓటును నమోదు చేసుకోవలసిందిగా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఈ.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చాంప్ల నాయక్, ప్రధాన కార్యదర్శి ఎండి అబ్దుల్ ఘని విజ్ఞప్తి చేశారు.పెన్షనర్లు కూడా తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా మనవి.ఫామ్ 18 దరఖాస్తు ఫారం ద్వారా ఆన్లైన్లో కూడా నమోదు చేసుకోవచ్చు.




## ఆర్టీసీ వరంగల్ టు డిపోలో పదవీ విరమణ చేసిన శ్రామిక్ పి సుదర్శన్

ప్రభాతవార్త-బాలసముద్రం:




వరంగల్ టు డిపోలో పి సుదర్శన్ శ్రామిక్ సుమారు 34 సంవత్సరాలు ఆర్టీసీకి సర్వీస్ చేసి బుధవారం పదవీ విరమణ పొందారు.ఈ పదవీ విరమణ సమావేశంలో ఎంఎఫ్ అమల అధ్యక్షత వహించగా అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న ప్రసంగించారు.సుదర్శన్ సేవలను ఎంఎస్ అమల స్టోర్స్ సూపర్ అంటే రమేష్ కొనియాడారు.ఆర్టీసీకి సుదర్శన్ సేవలను ఆదర్శంగా తీసుకొని మిగిలిన కార్మికులు చక్కగా పనిచేసి ఆర్టీసీకి మంచి పేరు తేవాలని వక్తలు అన్నారు.సేఫ్టీ వార్డెన్ ఎస్ బి రావు సుదర్శన్ సేవలను కొనియాడుతూ ఒక చక్కటి పాట పాడి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో డిపోలోని గ్యారేజ్ కార్మికులు, డ్రైవర్ కండక్టర్లు, ఆఫీస్ స్టాఫ్, సెక్యూరిటీ స్టాఫ్, ఎడిసిలు అందరూ పాల్గొని సుదర్శన్‌కి శాలువాలతో బొకేలతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

ప్రభాతవార్త- బాలసముద్రం:



గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులకు గుర్తింపు కార్డులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా చేతుల మీదుగా మోస్ట్ సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ధింబాయ్ టీవీ న్యూస్ సీఈవో వేముల సదానందం నేత గుర్తింపు కార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిఆర్ లెనిన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య కోశాధికారి బోళ్ల అమర్‌లు పాల్గొన్నారు.

## 181 మంది స్టాఫ్‌నర్సులకు నియామకపత్రం అందజేత

ప్రభాతవార్త- బాలసముద్రం:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉద్యోగ నియమకాలను ఎల్బీస్టేడియం హైదరాబాద్ నందు నియామక పత్రాలను 6956 స్టాఫ్ నర్సులకు అందించారు. ఈ నియామకాలలో వరంగల్ జిల్లాకు 181 మంది స్టాఫ్ నర్సులను కేటాయించగా అందులో 179 మంది హాజరై నియామకపత్రాలు తీసుకోవడం జరిగింది. ఈ నియామక పత్రాలను తీసుకున్న వెంటనే వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ జిల్లాలో కేటాయించిన ఇనిస్టిట్యూట్లలో విధులలో చేరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. వెంకటరమణ తెలుపుతూ 179 మందిని అభినందించారు.

## మదర్స్‌ల్యాండ్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం

నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త

పట్టణంలోని మదర్స్‌ల్యాండ్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం చాలా ఘనంగా బుధవారం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. ఆర్‌జెడిగా డి.సాయి రాజేష్, డిఈఓగా ఎం.విష్ణువర్ధన్, డిప్యూటీ డిఈఓగా పి.లాస్య ప్రియ, ఎంఈఓగా ఎల్.కార్తీక్, కరస్పాండెంట్‌గా ఏ.శ్రీనాథ్, ప్రిన్సిపాల్‌గా సిహెచ్.వైష్ణవి, వైస్ ప్రిన్సిపాల్‌గా బి.రాజేష్‌లు మారి అందరినీ ఆకర్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులందరూ వారి అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి



అత్యంత ప్రతిభ కనబరిచి పాఠాలు బోధించిన వారందరిని అభినందించారు. అనంతరం అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ రమేష్ మరియు ప్రిన్సిపాల్ నవిత బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత వెంకటయ్యని సన్మానించిన విద్యార్థి సంఘం నాయకులు

నర్సంపేట,జనవరి 31, ప్రభాతవార్త



నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 25 సంవత్సరాల నుండి నర్సంపేట ప్రాంతంలోని వివిధ మండలంలో నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఎంతోమంది పేద విద్యార్థులకు తనదైన శైలిలో విద్య నేర్పడంతో పాటు ఆర్థిక సమస్యలతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు గమనించి వారికి పరీక్ష ఫీజు మరియు మెటీరియల్ అందజేసిన గొప్ప అధ్యాపకుడని అన్నారు. ఇటీవల 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెంకటయ్యను గుర్తించి వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకుడుగా అవార్డు పొందిన వెంకటయ్యని ఏబిఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్, ఎంఎస్ఎఫ్ సంఘాల నాయకులు బొట్ల నరేష్, జన్ను రమేష్, చింత సిద్దు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ యొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామి ప్రజావేదిక

నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త



మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం, సామాజిక తనిఖీకి సంబంధించిన ప్రజావేదిక కార్యక్రమం నేడు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి జిల్లా చైర్మన్ ఆదేశానుసారం ప్రజావేదిక నిర్వహించి 1 ఏప్రిల్ 2022 నుండి 31 మార్చి 2023 వరకు జరిగిన ఉపాధిహామి పనులపై జనవరి 20 నుండి జనవరి 31 వరకు సామాజిక తనిఖీ బృందం మండలంలో నిర్వహించిన నిర్వాహణ కార్యక్రమాలపై ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిదులు, ఉపాధిహామి సిబ్బంది, ఆయా గ్రామాల ఉపాధిహామి కూలీలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.

## పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలి

నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త



రాభోయే మార్చి నెలలో జరిగే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా సంసిద్ధతత కావాలని మండల ఎంఎల్ఎస్ అధికారి శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా విద్యాధికారి ఆదేశాలకు అనుగుణంగా బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులు స్కూల్ కాంప్లెక్స్ వారీగా జిల్లా అధికారులచే ఎంపిక కాబడిన నిపుణుల చేత విద్యార్థులకు పరీక్షలకు ముందస్తు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం జడ్పిహెచ్ఎస్ నల్లబెల్లి, శనిగరం, కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంతుహింసను నివారించాలంటూ ర్యాలీ

చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త

అక్రమంగా, విచ్చలవిడిగా సాగుతున్న జంతుహింసను నివారించాలంటూ మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జంతు సంక్షేమ సంస్థ జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం.బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రకాష్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ కొనసాగించారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు చేబూని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ జీవ హింస చేయడం నేరమన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ జీవజాతి మనుగడను పరిరక్షించాలన్నారు. కాగా జంతు సంక్షేమ పక్షత్సవంలో భాగంగా జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పాపమ్మ, పశువైద్యాధికారి డా.మంజుల, డా.రాధిక, సిబ్బంది రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్‌కి జాతీయ బిసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 31, ప్రభాతవార్త

జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో మహదేవపూర్ గ్రామ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత శ్రీపతి బాపును ఘనంగా సన్మానం చేయడం జరిగిందని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మహదేవపూర్ సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ప్రజలకు ఏసమస్య వచ్చినా అందుబాటులో ఉంటే పలు సేవా కార్యక్రమాలు చేశారని, సర్పంచ్‌ల పదవీకాలం నేటితో ముగుస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సర్పంచ్ 10,000/-, ఉపసర్పంచ్ రూ.5,000/-, వార్డు సభ్యులకు రూ.2,000/-నెలసరి వేతనం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన సాహిత్య అకాడమీ అవార్డు సెలక్షన్ అధ్యక్షుడు తాటికొండ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రత్యేకాధికారులు వీరే

దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త

గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం జనవరి 31తో ముగుస్తుండటంతో ఫిబ్రవరి 1 నుంచి 34 గ్రామపంచాయతీలకు గ్రామ ప్రత్యేకాధికారులను నియమిస్తున్నట్లు ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రత్యేకాధికారి ఆడవిరంగాపురం పి.మమత, బందంపల్లి ఎస్.రామ్మూర్తి, బిక్కాజిపల్లి బి.చిన్నమల్లయ్య, బొబ్బిరోనిపల్లి ఎం.సంపత్, చలపర్తి టి.సురేష్, చంద్రయ్యపల్లి రాజేష్, చాపబండ రామకృష్ణ, దేశాయిపల్లి జి.స్వాతి, దుగ్గొండి రవిచంద్రారెడ్డి, గిర్నిబావి శరత్‌కుమార్, గొల్లపల్లి రామ్మోహన్, గుడ్డేల్గులపల్లి హనుమంతు గుడిమహేశ్వరం జి.గఫూర్, కేశవపురం ఎం.విశ్వశాంతి, లక్ష్మీపురం సిహెచ్.రవికుమార్, మదిరె మందపల్లి బి.రాజేందర్, మహ్మదాపురం కే.పవన్‌కుమార్, మందపల్లి వెంకటేశ్వర్లు, మర్రిపల్లి జి.రాంబాబు, ముద్దునూరు బి.బాలాజీ, మైసంపల్లి బి.కరుణశ్రీ, నాచినపల్లి, ఎం.శ్రీధర్‌గౌడ్, నారాయణతండా, మధు, పీజీతండా బి.రవి, పోనకల్ ఎం.భాస్కర్, రాజ్యతండా, ఎస్.నవ్య, రేబల్లె ఏ.సతీష్, రేకంపల్లి వీరన్న, శివాజీనగర్, బి.శ్రీదేవి, స్వామిరావుపల్లి జయరాణి, తిమ్మంపేట సిహెచ్ దయాకర్, తొగర్రాయి ఎల్‌శారధ, వెంకటాపురం పి.కృష్ణప్రసాద్‌లను నియమిస్తున్నట్లు తెలిపారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగుచేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని జిల్లా వ్యవసాయాధికారి ఉష అన్నారు. మండలంలోని తొగర్రాయి, గిర్నిబావి, రేకంపల్లి, శివాజీనగర్ గ్రామాల్లో బుధవారం మొక్కజొన్న వేరుశనగ పంటల్లో క్షేత్రీయ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తేముందు విత్తనశుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడపీడలు దరిచేరవన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసేముందు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సారంగం, ఏఈవో విశ్వశాంతి, రైతులు పాల్గొన్నారు.

## సిఫార్సుపై బహిష్కరణ ఎత్తివేత

చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త

చెన్నారావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బొంత శ్రీనివాస్‌పై విధించిన బహిష్కరణను ఎత్తివేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం శ్రీనివాస్‌ను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు వార్త వచ్చిన విషయం తెలిసిందే. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బహిష్కరణను ఎత్తివేయడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగానే పార్టీలో కొనసాగుతారన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించేవిధంగా ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి ప్రశ్నపత్రాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని విద్యాశాఖాధికారి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలంటే విద్యార్థులు ఎవరు బయపడవద్దన్నారు. మంచివాతావరణంలో పరీక్షా కేంద్రానికి వెళ్లి బాగా రాయాలన్నారు. విద్యార్థులు 10/10 జీపీని తెచ్చుకునేవిధంగా నిరంతరం శ్రమించాలన్నారు. క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చదువుల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, వెంకటేశ్వర్లు, ఎస్‌కే.అహ్మద్, రజిని, శ్రీనివాస్, మొగిళి, మహేంద్రనాథ్, సుమలత పాల్గొన్నారు.

## మదర్స్‌ల్యాండ్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం

*నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త*

పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్స వం చాలా ఘనంగా బుధవారం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటీ విద్యార్థులకు విద్యను బోధించారు. ఆర్‌జెడిగా డి.సాయి రాజేష్, డిఈవోగా ఎం.విష్ణువర్ధన్, డిప్యూటీ డిఈవోగా పి.లాస్య ప్రియ, ఎంఈవోగా ఎల్.కార్తీక్, కరస్పాడెంట్‌గా ఏ.శ్రీనాథ్, ప్రిన్సిపాల్‌గా సిహెచ్.వైష్ణవి, వైస్ ప్రిన్సిపాల్‌గా బి.రాజేష్‌లు మారి అందరినీ ఆకర్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులందరూ వారి అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి



అత్యంత ప్రతిభ కనబరిచి పాఠాలు భోధించిన వారందరిని అభినందించారు. అనంతరం అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ రమేష్ మరియు ప్రిన్సిపాల్ నవిత బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత వెంకటయ్యని సన్మానించిన విద్యార్థి సంఘం నాయకులు

*నర్సంపేట,జనవరి 31, ప్రభాతవార్త*



నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 25 సంవత్సరాల నుండి నర్సంపేట ప్రాంతంలోని వివిధ మండలంలో నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఎంతోమంది పేద విద్యార్థులకు తనదైన శైలిలో విద్య నెర్పడంతో పాటు ఆర్థిక సమస్యలతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు గమనించి వారికి పరీక్ష ఫీజు మరియు మెటీరియల్ అందజేసిన గొప్ప అధ్యాపకుడని అన్నారు. ఇటీవల 75వ గణతంత్ర్య దినోత్స వం సందర్భంగా వెంకటయ్యను గుర్తించి వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకుడుగా అవార్డు పొందిన వెంకటయ్యని ఏబిఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్, ఎంఎస్ఎఫ్ సంఘాల నాయకులు బోట్ల నరేష్, జన్ను రమేష్, చింత సిద్దు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ యొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామి ప్రజావేదిక

*నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం, సామాజిక తనిఖీకి సంబందించిన ప్రజావేదిక కార్యక్రమం నేడు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి జిల్లా చైర్మన్ ఆదేశానుసారం ప్రజావేదిక నిర్వహించి 1 ఏప్రిల్ 2022 నుండి 31 మార్చి 2023 వరకు జరిగిన ఉపాధిహామి పనులపై జనవరి 20 నుండి జనవరి 31 వరకు సామాజిక తనిఖీ బృందం మండలంలో నిర్వహించిన నిర్వాహణ కార్యక్రమాలపై ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిదులు, ఉపాధిహామి సిబ్బంది, ఆయా గ్రామాల ఉపాధిహామి కూలీలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.

## పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలి

*నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



రాభోయే మార్చి నెలలో జరిగే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా సంసిద్ధతత కావాలని మండల ఎఫ్ఎల్ఎన్ అధికారి శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా విద్యాధికారి ఆదేశాలకు అనుగుణంగా బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులు స్కూల్ కాంప్లెక్స్ వారుగా జిల్లా అధికారులచే ఎంపిక కాబడిన నిపుణుల చేత విద్యార్థులకు పరీక్షలకు ముందస్తు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం జడ్పిహెచ్ఎస్ నల్లబెల్లి, శనిగరం, కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంతుహింసను నివారించాలంటూ ర్యాలీ

*చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త*

అక్రమంగా, విచ్చలవిడిగా సాగుతున్న జంతుహింసను నివారించాలంటూ మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జంతు సంక్షేమ సంస్థ జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం.బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రకాష్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ కొనసాగించారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు చేబూని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ జీవ హింస చేయడం నేరమన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ జీవజాతి మనుగడను పరిరక్షించాలన్నారు. కాగా జంతు సంక్షేమ పక్షత్స వంలో భాగంగా జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పాపమ్మ, పశువైద్యాధికారి డా.మంజుల, డా.రాధిక, సిబ్బంది రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్‌కి జాతీయ బిసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

*కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 31, ప్రభాతవార్త*

జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో మహదేవపూర్ గ్రామ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత శ్రీపతి బాపును ఘనంగా సన్మానం చేయడం జరిగిందని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మహదేవపూర్ సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ప్రజలకు ఏసమస్య వచ్చినా అందుబాటులో ఉంటే పలు సేవా కార్యక్రమాలు చేశారని, సర్పంచ్‌ల పదవీకాలం నేటితో ముగుస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సర్పంచ్ 10,000/-, ఉపసర్పంచ్ రూ.5,000/-, వార్డు సభ్యులకు రూ.2,000/-నెలసరి వేతనం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన సాహిత్య అకాడమీ అవార్డు సెలక్షన్ అధ్యక్షుడు తాటికొండ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రత్యేకాధికారులు వీరే

*దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త*

గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం జనవరి 31తో ముగుస్తుండటంతో ఫిబ్రవరి 1 నుంచి 34 గ్రామపంచాయతీలకు గ్రామ ప్రత్యేకాధికారులను నియమిస్తున్నట్లు ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రత్యేకాధికారి అడవిరంగాపురం పి.మమత, బందంపల్లి ఎస్.రామ్మూర్తి, బిక్కాజిపల్లి బి.చిన్నమల్లయ్య, బొబ్బిరోనిపల్లి ఎం.సంపత్, చలపర్తి టి.సురేష్, చంద్రయ్యపల్లి రాజేష్, చాపబండ రామకృష్ణ, దేశాయిపల్లి జి.స్వాతి, దుగ్గొండి రవిచంద్రారెడ్డి, గిర్నిబావి శరత్‌కుమర్, గొల్లపల్లి రామ్మోహన్, గుడ్డేల్గులపల్లి హనుమంతు గుడిమహేశ్వరం జీ.గఫుర్, కేశవపురం ఎం.విశ్వశాంతి, లక్ష్మీపురం సిహెచ్.రవికుమార్, మదిరె మందపల్లి బి.రాజేందర్, మహ్మదాపురం కే.పవన్‌కుమార్, మందపల్లి వెంకటేశ్వర్లు, మల్రిపల్లి జీ.రాంబాబు, ముద్దునూరు బి.బాలాజీ, మైసంపల్లి బి.కరుణశ్రీ, నాచినపల్లి, ఎం.శ్రీధర్‌గౌడ్, నారాయణతండా, మధు, పీజీతండా బి.రవి, పోనకల్ ఎం.భాస్కర్, రాజ్యతండా, ఎన్.నవ్య, రేబల్లె ఏ.సతీష్, రేకంపల్లి వీరన్న, శివాజీనగర్, బి.శ్రీదేవి, స్వామిరావుపల్లి జయరాణి, తిమ్మంపేట సిహెచ్ దయాకర్, తొగర్రాయి ఎల్‌శారధ, వెంకటాపురం పి.కృష్ణప్రసాద్‌లను నియమిస్తున్నట్లు తెలిపారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగుచేస్తే అధిక దిగుబడులు

*దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త*

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని జిల్లా వ్యవసాయాధికారి ఉష అన్నారు. మండలంలోని తొగర్రాయి, గిర్నిబావి, రేకంపల్లి, శివాజీనగర్ గ్రామాల్లో బుదవారం మొక్కజొన్న వేరుశనగ పంటల్లో క్షేత్రీయ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తేముందు విత్తనశుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడపీడలు దరిచేరవన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసేముందు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సారంగం, ఏఈవో విశ్వశాంతి, రైతులు పాల్గొన్నారు.

## సిఫార్సుపై బహిష్కరణ ఎత్తివేత

*చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త*

చెన్నారావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బొంత శ్రీనివాస్‌పై విధించిన బహిష్కరణను ఎత్తివేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు నర్స య్యగౌడ్ తెలిపారు. మంగళవారం శ్రీనివాస్‌ను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు వార్త వచ్చిన విషయం తెలిసిందే. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బహిష్కరణను ఎత్తివేయడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగానే పార్టీలో కొనసాగుతారన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

*దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త*

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించేవిధంగా ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి ప్రశ్నపత్రాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని విద్యాశాఖాధికారి బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలంటే విద్యార్థులు ఎవరు బయపడవద్దన్నారు. మంచివాతావరణంలో పరీక్షా కేంద్రానికి వెళ్లి బాగా రాయాలన్నారు. విద్యార్థులు 10/10 జీపీని తెచ్చుకునేవిధంగా నిరంతరం శ్రమించాలన్నారు. క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో చదువుల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, వెంకటేశ్వర్లు, ఎస్‌కే.అహ్మద్, రజిని, శ్రీనివాస్, మొగిళి, మహేంద్రనాథ్, సుమలత పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలకు ఒత్తిడి గురికాకుండా ఉండవచ్చు

**-విద్యార్థులకు మొబైల్ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి**

**-చదువును కష్టపడి కాదు..ఇష్టపడి విజయం సాధించవచ్చు**

**-సైకాలజిస్ట్, మోటీవేషనల్ స్పీకర్ సుధీర్ సాంద్ర**

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*

విద్యార్థులు పరీక్షలకు ఒత్తిడికి గురికాకుండా ఉండవచ్చని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులు మొబైల్ ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని సైకాలజిష్ట్, మోటీవేషనల్ స్పీకర్ సుధీర్ సాంద్ర(హైదరాబాద్) అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో స్వయం కృషి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలో ఒత్తిడి ఎలా జయించడం అనే అవ గాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్ర మానికి ప్రముఖ సైకాలజిష్ట్, మోటీ వేషనల్ స్పీకర్ సుధీర్ సాంద్ర ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలలో ఒత్తిడికి గురికాకుండా, కష్టపడి కావు చదువును ఇష్టపడి చదవడం వల్ల విజయం సాధించ వచ్చని తెలియ జేశారు. విద్యార్థులకు మొబైల్ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉంచా లని తల్లిదండ్రులకు సూచించారు. పోటీ ప్రపం చంలో విద్యార్థులు ముందంజలో ఉండాలని, ఒత్తిడిని నెగ్గి తమ గమ్యాన్ని చేరుకోవాలని కార్య క్రమంలో పాల్గొన్న వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్య క్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, మెటా మైండ్ ఐఐటీ అకాడమీ ఛైర్మన్ మనోజ్, యోగాచార్యులు గౌరోజు సదానందం, కాటారం, మహదేవపూర్ మండలాల నుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, స్వచ్ఛంధ సంస్థ సభ్యులు కొట్టే సతీష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన స్వయంకృషి స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులను పలువురు అభినందించారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మొదటి పేజి తరువాయి**

కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి సంబందించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అదే విధంగా ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఓపీ, ఐపీ సేవలతో పాటు ప్రసూతి సేవలను మెరుగు పరచాల న్నారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీహెచ్ఎస్ డాక్టర్ గౌతమ్చౌహాన్, అడిషనల్ డీఎంహెచ్వఓ డా.మదన్మోహన్, సామాజిక వైద్యశాల వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# మేడారం భక్తుల ఆరోగ్యమే లక్ష్యంగా పనులు

**మొదటి పేజి తరువాయి**

మహాజాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు వస్తున్నందున జాతర ప్రాంగణంలో ఎలాంటి చెత్తా చెదారం లేకుండా భక్తులు ఆరోగ్యంగా ఉండేందుకు పనులు చేపడుతున్నారు. గతంలో కంటే ఈ సారి పనులు మెరుగ్గా ఉన్నాయని భక్తులు అంటున్నారు. పారిశుద్ధ్య పనుల క్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డీపీవోలు, పలు ఏరియాలలో దగ్గర ఉండి పనులు చేపించడం భక్తులకు ఇబ్బందికరంగా లేకుండా ఉండడం అభినందనీయంగా ఉందని భక్తులు అంటున్నారు. జంపన్నవాగు గద్దెల ప్రాం గణం, జాతర పరిసరాలు 8 సెక్టార్లుగా అది కారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఆయా ఏరియాలుగా విభజించి పనిచేస్తున్నారు. నెల రోజులుగా ఈ పారిశుద్ధ్య పనులు సాగు తున్నాయి. దీంతో జాతర పరిసరాల ప్రాంతం అంతా క్లీన్ అండ్ గ్రీన్గా ఉండడం గమనార్హంగా ఉందంటున్నారు. రెండు రోజుల పాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, జాతర పరిసరాల్లో పర్యటించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మెరుగ్గా చేస్తున్నారని, ఏ ఏరి యాలలో చూసినా సెక్టో రియల్ అదికారులు వెంబడి ఉండడం, పంచా యతీ కార్య దర్శులు కూడా పను లను పర్యవేక్షించడం ఎంతో బాగు ందని అన్నారు. పారిశుద్ధ్య పనులు మందకోడిగా ఉండ డం, గద్దెల ప్రాంతం జంపన్నవాగు ఐటిడిఏ క్యాంపు ఆఫీస్ కార్యాలయం, ఈ ప్రాంతాలలో అధికంగా కూలీలను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బం దులు లేకుండా ఎప్పటికప్పుడు చెత్తా చెదారాన్ని ఎత్తి వేస్తూ ట్రాక్టర్లలో తరలించి ఊరు బయట డంప్ చేయడం, తగలబెట్టడం బాగుందన్నారు. అంతేకాకుండా ఈ సారి పారిశుద్ధ్య పనుల్లో డీపీవో వెంకయ్య, స్థానికంగా మకాం వేసి పనులను పర్యవేక్షించడం పట్టుదలగా చేస్తున్నారని, జిల్లా కలెక్టర్లతో పాటు ఐటిడిఏ పీవో అంకిత్ కూడా ప్రశంసించారు. ఈ కార్యక్ర మంలో 8 మండలాల డీపీవోలు, ఆయా మండ లాల పంచాయతీ కార్యదర్శులు, ఐటిడిఏ ఏపీవో వసంతరావు, మిగతా అధికారులు పాల్గొన్నారు.





# ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,జనవరి31,ప్రభాతవార్త*

ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నేడు స్థానిక వంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేయనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి హాజరై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేయనున్నారని పెర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, హాజరై సన్నా హక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయ కులు ఒంటికొమ్ము యుగంధర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు తాజుద్దిన్, ఐనమల్లు, రవి, కృష్ణ పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**- ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్**

*భూపాలపల్లి రూరల్, జనవరి 31 (ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్,ఫస్టిసైడ్అండ్ సీడ్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. అధ్యక్షులుగా సిరికొండ తిరుపతిరావు, ఉపాధ్యక్షులుగా ఎం. తిరుపతి, ప్రచార కార్య దర్శిగా కె. అశోక్, కోశాధికారిగా కె. క్రాంతి, గౌరవ అధ్యక్షులుగా వై. వెంక టేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి. సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా వి. రాంబాబు, గౌరవ సలహాదారులుగా టి. శ్రీనివాస్, కె. రాజేశ్వర్ రావులతో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. వీరు మంజూర్ నగర్లోని ఏఎస్ఆర్ గార్డెన్లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించగా.. ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలన్నారు. డీలర్ల సమస్య లేమైనా ఉంటే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబారి సమ్మారావు, సంపత్రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త*



లక్నేపల్లి గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మరియు బుడుగ జంగాల కాలనీలో సీసీ రోడ్డు పనులను శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అదేవిధంగా గ్రామాలలో ఉన్న సమస్యలు ఏదైతే ఉన్నాయో సీసీ రోడ్లు,డ్రైనేజీ, లైటింగ్ మరియు ఇంకా ఏ సమస్యలు ఉన్న వాటిని దశలవారీగా పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బుధవారంతో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సర్పంచులు ఉపసర్పంచులు మరియు పాలకవర్గ సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం

**-20వేల నగదు, 3లక్షల ఆస్థి నష్టం**

*దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త*

విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్గమై ఇంట్లోని విలువైన సామాగ్రి దగ్ధమైన సంఘటన దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో బుదవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నల్లగొండ నర్సయ్య సాయంత్రం ఇంట్లో నిద్రి స్తుండగా ఇల్లు విద్యుద్ఘాతంలో మంటలు అంటుకొని ఒక్కసారి మంటలు చలరేగడంతో సామాగ్రి కాలిపోతుండగా స్థానికులు చూసి ఇంట్లో నిద్రిస్తున్న నర్సయ్యను బయటకు తీసుకొని వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అదు పులోకి రాక పోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా ఫైరింజన్తో మంటలను ఆర్పివేశారు. నగదు 20వేలు, బట్టలు, ఇంట్లో మంచము, బీరువా ఇతర వస్తువులు మంటల్లో కాలి పోయాయన్నారు. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలన్నారు.



# ఆక్రమణలపై రాజకీయ ఒత్తిళ్లు

### వెనుదిగిరిన బల్దియా అధికారులు

*పోచమ్మ మైదాన్, జనవరి 31, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 25వ డివిజన్ పోచమ్మ మైదాన్ జంక్షన్ పరిధిలోని మండి బజార్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలపై బల్దియా ఉక్కు పాదం మోపింది. బుధవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తులతో మండిబజార్ ప్రాంతం లోని రోడ్డును ఆక్రమించుకుని వ్యాపా రాలు చేస్తున్న వారి సముదాయాల ముందర ఉన్నటు వంటి రేకుల షెడ్లు, పూల దుకాణాలు, రోడ్డుపైనే ఉన్న టిఫిన్ సెంటర్ల తోపుడు బండను జేసీబీతో సాయంతో తొలగించడం జరిగింది. ఇందులో భాగంగా కొంతమంది చిరు వ్యాపారస్తులు




అధికార పార్టీ నాయకులు అవడంతో రోడ్డును ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించ కపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తాయి. పోచమ్మ నుండి మండి బజార్ వరకు రోడ్డుపై ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించడం మొదలు పెట్టగా ముచ్చటగా మూడు తొలగించగానే ఆ ఆక్రమణలను తొలగించడం ఆపివేయాలని వచ్చిన అధికారులకు ఫోనులో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతి నిధులు, నాయకులు హెచ్చరించిన నేపథ్యంలో బల్దియా అధికారులు వెనుతిరిగి పోయా రని స్థానికంగా చర్చనీయాంశమైంది. దీంతో చేసేది ఏమీ లేక అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల కారణంగా వరంగల్ మహానగర పాలక



సంస్థ అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చి వేతలను ఆపివేశారు.

# ప్రజల సమస్యలపై స్పందిస్తేనే ప్రజాప్రతినిధులకు మనుగడ

### అటవీ అధికారులు సంయమనంతో పని చేయాలి
### ఇసుక దందాకు వెంటనే చెక్ పెట్టండి
### వట్టెవాగు జాతర పనులు అడ్డుకోవద్దు
### మండలసభలో మానుకోట ఎమ్మెల్యే

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై స్పందించి వాటి పరిష్కారం కొరకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకే ప్రజల్లో మనుగడ ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తమ ప్రాంతాల సమస్యల గురించి మండల సభలో మాట్లాడకుండా మౌనంగా కూర్చుంటే సరైంది కాదన్నారు. ఇకపై జరిగే ప్రతి మండల సభలో తాను సమస్యలపై సమీక్షిస్తానని, ఎంపిటిసి సభ్యులు తమ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహనతో సమావేశాలకు హాజరు కావాలాన్నారు. తమ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని కోరుకుంటున్నదన్నారు. ఎన్నికల వరకే పార్టీలు తప్ప ఆ తర్వాత తాను నియోజకవర్గ ప్రజలందరికి ఎమ్మెల్యేనే అని అన్నారు. ఏకలవ్య పాఠశాల భవన సముదాయ నిర్మాణం పేరుతో చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజనులకు చెందిన భూములను స్వాధీనం చేసుకోవడం కక్షసాధింపు చర్యగా తాను భావిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజన భూములపై గూడూరు ఎంపిటిసి-1 సభ్యుడు కత్తి స్వామి లేవనెత్తిన అభ్యంతరాలపై ఎమ్మెల్యే స్పందించారు. ఏకలవ్య భవనాలకు గిరిజనుల భూములే దొరికాయా అంటు తహసిల్దార్‌ను ప్రశ్నించారు. వెంటనే ఈ విషయంపై దృష్టి సారించి గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని తహసిల్దార్ అశోక్‌కుమార్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.

**అటవీ అధికారులు సంయమనంతో పని చేయాలి....**

పోడు భూములు విషయంలో, గిరిజనుల జాతరల విషయంలో అటవీ అధికారులు సంయమనంతో పని చేయాలని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ పనులు కొనసాగించాలని ఎమ్మెల్యే మురళీనాయక్ ఆదేశించారు. అటవీశాఖ చర్చ సమయంలో డిఆర్‌ఓ శ్రీనివాసన్ వేదికపైకొచ్చి తమ శాఖకు సంబంధించిన వివరాలు తెలుపుతున్న సమయంలో పోడు భూములకు హక్కు పత్రాల జారీ విషయంపై సభ్యులు ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు జారీ చేసిన హక్కు పత్రాలు కేవలం ఒట్టు




దండుకోవాలన్న ఆలోచనతో జారీ చేసినవేనని, వాటి ద్వారా రైతులు ఎలాంటి ప్రయోజనం పొందలేకపోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. పోడు భూము ల్లో గతంలో తీసుకున్న బావుల పూడికతీతను కూడా అడ్డుకో వద్దన్నారు. అదేవిధంగా మండలంలోని వట్టెవాగు జాతర జరిగే ప్రాంతంలో జాతర నిర్వాహకులు ఏవైనా చిన్నచిన్న పనులు చేస్తే అభ్యంతర పెట్టవద్దని అన్నారు. ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాల్లోనే ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

**ఇసుకదందాను వెంటనే నిలిపివేయాలి....**

మండలంలో కొనసాగుతున్న ఇసుక దందాను వెంటనే నిలిపివేసే దిశగా అటవీ, రెవెన్యూ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తమకు అనుకూలంగా ఉన్నవారు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని, వేరే వారు ఇసుక తెచ్చుకుంటే పట్టుకొని సీజ్ చేస్తున్నారని తనకు ఫిర్యాదులందుతున్నాయన్నారు. రెవెన్యూ అధికారులు కూడా ఇసుక తరలింపుపై దృష్టి సారించి ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుక తోలకుండా అడ్డుకోవాలని ఎమ్మెల్యే స్థానిక తహసిల్దార్‌ను ఆదేశించారు. ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్ అధ్యక్షతన జరిగిన మండల సభలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సబ్‌సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే....**

మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంలో నూతనంగా నిర్మించిన సబ్‌సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం ప్రారంభించారు. అనంతరం గూడూరు సిహెచ్‌సిని సందర్శించి ఆసుపత్రి పనితీరును పరిశీలించారు. సూపరిండెంట్ వీరన్నతో మాట్లాడి సమస్యలపై సమీక్షించారు.




## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -నగర మేయర్ గుండు సుధారాణి

*వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 31 ప్రభాతవార్త :*



ఎస్సీ సబ్‌ప్లాన్ కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద అభివృద్ధి పనుల పురోగతిని పైపులైన్ లీకేజీలపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎస్సీ సబ్‌ప్లాన్ కింద 25కోట్లరూపాయలతో మురుగు కాలువలు అంతర్గత రోడ్లు, ఎస్సీ ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టగా అందులో 50శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మహానగరంలో పలుప్రాంతాల్లో నీటి పైప్‌లైన్ లీకేజీ వల్ల తాగునీరు వృధాగా పోతున్నదని, దీని ద్వారా నగర ప్రజలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రణాళిక ప్రకారం నీటి లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్షలో ఎస్సీ కృష్ణారావు, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల నియంత్రణ అధికారిగా ఆచార్య నరసంహచారి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :*

కేయూ పరీక్షల నియంత్రణ అధికారిగా ఆచార్య ఎస్.నరసింహచారిని నియమిస్తూ వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు ఉత్తర్వులు జారీచేశారు. దూరవిద్య కేంద్ర సంచాలకులుగా ఆచార్య వి.రామచంద్రం, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎం.సదానందం, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య పి.అమరవేణి, యూనివర్శిటీ పీజీ కళాశాల సుబేదారి, హన్మకొండ ప్రిన్సిపాల్‌గా ఆచార్య పి.వరలక్ష్మీ, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ గా డా.ఏటీబీటీ ప్రసాద్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేశారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

# టాక్స్ మేళా ద్వారా రెవెన్యూ సంబంధ సమస్యలు పరిష్కారం

*వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 31 ప్రభాతవార్త :*

టాక్స్ మేళా ద్వారా రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని బల్దియా కమిషనర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆశాభావం వ్యక్తంచేశారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాక్స్ మేళాలో దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని కమిషనర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగుసూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ బుధవారం బల్దియా ప్రధాన కార్యా లయంలో టాక్స్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, నగరానికి చెందిన ప్రజలు టాక్స్ సంబంధమైన అంశాలు, టాక్స్ వివరణ తదితర సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్ సేవలు అన్ని సీడీఎంఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఫిబ్రవరి-మార్చి మాసం రాబోతుందని, మునిసిపల్ చట్టం ప్రకారం జూన్-డిసెంబర్ మధ్య కాలంలోనే పన్నులు చెల్లించాల్సి ఉంటుందని, నల్లా పన్నులు, ఆస్తిపన్నులు, ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్న కమర్షియల్ షాపులు వెంటనే పన్నులు చెల్లించి బల్దియాకు ఆర్థిక తోడ్పాటు అందించాలని ప్రజలను కోరారు. అనంతరం అదనపు కమిషనర్ మాట్లాడుతూ మేళాలో 13మంది వివిధ రెవెన్యూ సంబంధ అంశాల పరిష్కారంపై దరఖాస్తులు అందచేశారని, వాటిని రెవెన్యూ సిబ్బందికి అందచేసి వారంలోగా పరిష్కారం అయ్యేలా చూస్తామనితెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సూరింటెండెంట్ ఆనంద్, ఐటీ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

**- పన్నులు చెల్లించకుంటే రెడ్‌నోటీసుల జారీ..:**

పన్నులు చెల్లించకుంటే రెడ్‌నోటీసులు జారీ చేయాలని బల్దియా కమిషనర్ షేక్‌రిజ్వాన్ భాషాఆదేశించారు. బుధవారం నగర పరిధిలోని గోపాలస్వామి ఆలయ ప్రాంతంలో పన్నుల వసూలు తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమర్షియల్ పార్ట్ పేమెంట్‌లో పెండింగ్‌లు ఉండకూడదని అలాంటి వాటికి రెడ్‌నోటీసులు అంద చేయాలన్నారు.

**-కమిషనర్‌కు ఆస్తిపన్నుచెక్ అందచేత..:**

హంటర్ రోడ్డుకు చెందిన సాకేత్ ఆటో గ్యారేజ్ యాజమాన్యం బకాయి పడి ఉన్న ఆస్తి పన్ను రూ.1,05,278చెక్కును కమిషనర్‌కు ప్రధాన కార్యాలయంలో అంద చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, సాని టరీ సూపర్‌వైజర్ సాంబయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు విజయ్, సోహైల్, సానిటరి ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రాజ్, ఐటీ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.



జనగామ వార్త

# గ్రామాల అభివృద్ధి ఫామ్‌హౌస్‌ల వరకే



చిల్పూర్, జనవరి 31 (ప్రభాతవార్త :

చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో నియోజకవర్గ అభివృద్ధి నిధులు దుర్వినియోగం చేసిన వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో (సీడీఎఫ్) గ్రామంలోని సీసీరోడ్లు ఇతరత్ర ప్రజలకు అవసరమైన గ్రామాభివృద్ధికి వినియోగించాల్సి ఉండగా కేవలం గ్రామసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూష మనోజ్‌రెడ్డి తన ఫామ్‌హౌస్‌కు సీసీరోడ్ వేసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని పలు కాలనీలలో సీసీరోడ్లు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో సీసీరోడ్లు లేకపోవడంతో కాలనీలు బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అవేమి పట్టనట్టుగా సర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఏకపక్ష నిర్ణయంతో అవసరం లేనిచోట సీసీరోడ్లు వేయడం శోచనీయం అన్నారు. ఫామ్‌హౌస్‌లో విందులు వినోదాలకు రాజకీయ నాయకులు వస్తుంటారని, వారి కోసమే వారి వాహనాలకు ఇబ్బంది కలగకుండా ఆలోచించి నిర్మానుష్య ప్రదేశం వ్యవసాయ క్షేత్రాలలో సీసీ రోడ్లు వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజలకుఅ వసరం లేని చోట సుమారు రూ.20లక్షల ప్రజాధనం వృధా చేసి సీసీరోడ్లు జరిగిందన్నారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, సంబంధిత శాఖమంత్రి చొరవ తీసుకుని ప్రజాధనం దుర్వినియోగంపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సీసీరోడ్డుకు నిధులను విడుల చేయకుండా ఉండాలని కోరారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈవిషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలబయిన నరేష్, పోలబోయిన జోగులు, పాషా, ఉడుత వేణు, బర్మపోషయ్య, పల్లపు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 57మంది స్టాఫ్ నర్సుల నియామకం

**-జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రాష్ట్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించిన స్టాఫ్‌నర్సుల నియామక ప్రక్రియలో భాగంగా జనగామ జిల్లాలో 57మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ కలెక్టరేట్ కార్యాలయంలో ఈ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందచేయనున్నారు. డీఎంహెచ్‌వో శ్రీదేవి,ప్రోగ్రాం ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

**-అదనపు కలెక్టర్ పర్మర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, జనవరి 31 (ప్రభాతవార్త :



జనగామ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేష్‌కుమార్ అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని కుర్మవాడ 21, 23వార్డులలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ నెహ్రూపార్కువద్ద ఉన్న శ్మశానవాటికలో గల చెత్తను తొలగించాలని తెలిపారు. రోడ్లపై మూత్రవిసర్జన చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే వారికి రూ.500 ఫెనాల్టీ విధించారు. ఈ మేరకు టాయిలెట్లను ఉపయోగించాలని ప్రజలందరిని కోరారు. అదేవిధంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్‌నగర్‌లోని నర్సరీలను, పట్టణ ప్రకృతి వనాలను పరిశీలించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కడియం

రఘునాథపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త :



మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన అల్లిబిల్లి నర్సయ్య తండ్రి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మరణవార్త తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ఖిలాషాపురం గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతుడు వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రామజోగు రాంబాబు, జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, సీనియర్ నాయకులు చెంచు రమేష్, కావటి యాదగిరి, దూడల యాదగిరి, పాక్స్ డైరెక్టర్ జిట్టె వీరస్వామి పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయానికి రూ.25వేలు విరాళం అందించిన గుడివంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం, జనవరి 31 (ప్రభాతవార్త :



లింగాలఘణపురం మండలం ఏనెబావి గ్రామానికి సంబంధించిన ముదిరాజ్ కులదైవం అయిన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహాయంకోరగా బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి విరాళంగా రూ.25వేలు అందచేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డిని కలిసిన వారిలో ఉపసర్పంచ్ పుట్ట సిద్దులు, ఇట్టబోయిన మహేందర్, పొన్నం పరమేష్, ఇట్టబోయిన కనకయ్య, పొన్నం రమేష్, ఇట్టబోయిన కమలాకర్, పొన్నం శేఖర్, ఇట్టబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి విరమణ జీవితంలో ఓ భాగమే

రఘునాథపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త :

మానవ జీవనంలో ఉద్యోగి విరమణ అనేది ఒక భాగమేనని రఘునాథపల్లి మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో గత దశాబ్ద కాలంగా పైగా ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న బండ్ల జాన్‌పదవీ విరమణ సమావేశంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ ఉద్యోగంలో చేరేముందు ఎంతటి ఆనందంగా ఉంటామో విరమణ సమయంలో అంతకంటే ఎక్కువ బాధకలిగించే సంతోషం పట్టలేని దుఃఖంతో ఎవరైనా ఇంటికి వెళ్లాలినసందేనని, ఇది మన జీవితంలో ఒక భాగమేనని సూచించారు. వివిధ వక్తల ప్రసంగాలు, విద్యార్థుల ఆటపాటలతో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పీఆర్‌టీయు అధ్యక్షుడు పరిపూర్ణచారి, లక్ష్మీ, శ్యామ్‌రావు, భగవాన్‌రెడ్డి, రమేష్, లింగమూర్తి, సుజాత, అలకనంద, ఫాతిమా, మాధవిలత, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన జీపీ భవనం ప్రారంభించిన ఎంపీపీ

పాలకుర్తి, జనవరి 31 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం గుడికుంట్ల తండాలో రూ.22లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానిన గ్రామసర్పంచ్ క్రాంతి యాకూబ్‌లతో కలిసి ఎంపీపీ నల్లా నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వీరమనేని యాకాంతరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాటూరి యాకయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు, సేవాలాల్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు మహేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన సర్పంచ్‌స్వామి

బచ్చన్నపేట, జనవరి 31 (ప్రభాతవార్త :



మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని బుధవారం జీపీ ఆవరణంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్, లైన్‌మెన్, ఆశావర్కర్లను సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలో ఒకటి జిల్లాస్థాయిలో ఒకటి మండలస్థాయిలో మూడు అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. నాడు జరిగిన పల్లెప్రగతి కార్యక్రమంలో జిల్లాలో ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం జరిగిందని, నాటినుంచి నేటి వరకు ఎలాంటి కార్యక్రమం పిలుపునిచ్చినా వెన్నంటి ఉండి ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాలకవర్గానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ చవాన్ నరేష్, వార్డుసభ్యులు కృష్ణవేణి, అనసూయ రాజు, రజిత, ఏఎన్ఎం ఫణిత, అంగన్‌వాడీ టీచర్ హాజీర సీఏలు సిద్దేశ్వరి, గోవిందా సుందర్‌రెడ్డి, సత్యనారాయణ, కళ్యాణం ధనంజయ్‌కుమార్, జిట్ట శ్రీకాంత్, భానుకుమార్, రాములు, రామచంద్రం, అన్వర్ పాల్గొన్నారు.

# గావ్‌చేలో అభియాన్ కార్యక్రమంపై దిశ నిర్దేశం

**నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త**

గావ్‌చేలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ స్థానిక కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశంలో పాల్గొని దిశ నిర్దేశం చేశారు. గావ్‌చేలో అభియాన్ కార్యక్రమం ఇంచార్జి వన్నాల వెంకటరమణ హాజరై మాట్లాడుతూ ప్రధాని పథకాలను గ్రామ స్థాయిలో, బూత్ అధ్యక్షులతో ప్రజలకు తెలియజేయాలని వచ్చే పార్లమెంట్ ఎమ్మెల్సీలో బిజెపిలో గెలిచే విధంగా కార్యకర్తలు పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ రోజు భారతీయ జనతా పార్టీలోకి నర్సంపేట పట్టణ అద్యక్షులు బాల్నె జగన్ అధ్యక్షతన మహిళలు మామిడి హైమావతి, ఆడెపు సంధ్యారాణిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, బిజెపిలోకి జిల్లా అద్యక్షుల సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పుట్ట కవిత, పార్లమెంట్ కో కన్వీనర్ రామచందర్‌రెడ్డి, త్రిలోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిప్రసాద్,



గట్టికొప్పుల రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల సాంబమూర్తి, పంజాల రాము, బిజెవైఎం నాయకులు మనీష్, గూడూరు సందీప్, సప్తగిరి, వివిధ మండల అద్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాధ్యులు బూత్ అద్యక్షులు మోర్చా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త**



నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంసిపిఐ(యు) సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ, జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఏఐఎఫ్టీఎస్ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి జన్ను రమేష్, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ స్థలం ఆక్రమణకు గురికాకుండా స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీజీ, డిగ్రీ కళాశాలకు హాస్టల్స్‌ను మంజూరు చేసి నిర్మించాలని కోరారు. అదేవిధంగా జూనియర్ కాలేజీలకు కేటాయించిన స్థలాలకు బోర్డులు పెట్టి ఆ స్థలం రక్షణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశాఉ. పలు డిమాండ్లతో కూడిన వినతాపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు అందజేశారు.

## ప్రజా యుద్ధ నౌకా గద్దర్ అన్న జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి

**నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త**



ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సందర్భంగా బుధవారం టీజేఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఘనంగా నివాళి ఘటించారు. ఈ సందర్భంగా టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటి రామచందర్ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్‌తో పాటు ప్రజల్లో ఉద్యమ వ్యాప్తికి గద్దర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం జయశంకర్ సార్‌ను గద్దర్ అన్నను అవమాన రీతిలోకి నెట్టి మరి చావుకు కారణమైందని అన్నారు. ఇప్పుడు ప్రొఫెసర్ కొదండరాం పై కూడా కుట్రతో వ్యవహరిస్తుందని అన్నారు. తనతో సమానమైన ఏద్యమ నాయకున్ని గుర్తించలేని కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గుర్తించి గౌరవిస్తే చూసి ఓర్వలేక కోర్టులో కేసులు వేయించి రాక్షస ఆనందం పొందుతున్నాడని అన్నారు. ఇది తెలంగాణలోని ఉద్యమకారులందరికీ అవమానమని కేసీఆర్ పార్టీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేయాలని పిలుపునిస్తూ కేసీఆర్ కుట్రలను ప్రజలందరూ ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు భోనగాని రవీందర్, టీవీ నాయకులు సాంబరాత్రి మల్లేశం, కళ్యాణ్, సుభాష్, కిసోర్, జావేద్, సర్వేశం, శుభ ప్రభాకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త;** ఈ నెల 12న జరిగే నట్టల నివారణ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు విజయవంతం చేయాలని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించగా మేడపల్లి వైద్యాధికారి శశికుమార్, నల్లబెల్లి వైద్యాధికారి పిబి.ఆచార్యలు మాట్లాడుతూ ఈ నెల 12న ప్రతి పాఠశాలతో పాటు అంగన్‌వాడి కేంద్రాలలో జాతీయ నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించి 1 నుంచి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రలు వేయించడంతో పాటు, రెండున్నర సంవత్సరాల నుండి 19సంవత్సరాల లోపు పిల్లలకు పూర్తి నట్టల నివారణ మాత్రలు వేయించాలని వారు సూచించారు. నట్టల నివారణ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయాలని ఎంపిపి సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, తహసీల్దార్ రాజేష్, వైద్య సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలి

**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా ఈ నెల 6న ఓటరు నమోదు చివరి రోజు సందర్భంగా ప్రతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలని పిఆంటియు తెలంగాణ శాఖ మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఓటరు నమోదు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పట్టుకొమ్మకు బలమైన పునాధి ఓటు హక్కు అని ఆ ఓటు హక్కును విధిగా ప్రతి వ్యక్తి సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు. పిఆర్‌టియు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సి ఎన్నికల ఓటరు నమోదు క్యాంపెయిన్ నేడు ప్రారంభించడం




జరిగిందని ఈ కార్యక్రమంలో 200 మంది ఉపాధ్యాయులకు ఓటరు నమోదు పత్రాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, క్రిష్ణమూర్తి, కుమారస్వామి, వసంత, సుధాకర్‌రావు, చంద్రశేఖర్, శేఖర్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్, కిరణ్‌కుమార్, బద్రినాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునిత, మమత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## పదో విద్యార్థులకు ఓరియెంటేషన్ క్లాసులు

**చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త;** చెన్నారావుపేటలోని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఓరియెంటేషన్ క్లాసులు నిర్వహించారు. ఈ మేరకు మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ, స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణలు ఇందులో పాల్గొని పలు సలహాలు సూచనలు అందించారు. గతంలో కంటే మెరుగైన ఫలితాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. పరీక్షల్లో పది జీపీఏ సాధించి ఆదర్శంగా నిలువాలన్నారు. ఇందుకు ఇప్పటి నుండే ఉపాధ్యాయులు విద్యార్థులను పక్కా ప్రణాళిక రూపొందించాలన్నారు. నిరంతరం వారిని పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ప్రభాకర్‌రావు, రవి, అనుపమ, లింగమూర్తి, జగన్మోహన్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్‌రావు, రవీందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబిఎస్‌ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ నర్సంపేట పట్టణ సీఐ ఎస్సై ఆవిష్కరణ

**నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త**



ఏబిఎస్‌ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ నర్సంపేట పట్టణ సీఐ మరియు ఎస్సై చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఉమ్మడి జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం, విద్యారంగ సమస్యల గురించి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అండగా ఏబిఎస్‌ఎఫ్ ఉంటుందని అన్నారు. 2024వ సంవత్సరంలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్‌ఎఫ్ నాయకులు రాకేష్, గణేష్, ప్రశాంత్, వినయ్, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మృతిపట్ల విచారం

**చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త**

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మాదాసి ఎల్లస్వామి మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఎల్లస్వామి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతున్నారన్నారు. ఆరోగ్యం విషమించి బుదవారం ఉదయం మృతిచెందారన్నారు. మృతునికి కుమారుడు, కుమర్తె ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు పోలెపల్లి బిక్షపతి, బండారి సత్యం, శంకుషి రంజిత్‌కుమార్, మాదాసి సునిల్, ఫిరోజ్, దేవేందర్ తదితరులు ఉన్నారు.






## భూపాలపల్లి సీఐగా నరేష్‌కుమార్

**- ఉత్తర్వులు జారీ చేసిన ఐజీ తరుణ్‌జోష్**

భూపాలపల్లి రూరల్, జనవరి 31, (ప్రభాతవార్త)



భూపాలపల్లి పట్టణ సీఐగా డి.నరేష్‌కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు బుధవారం ఐజీ తరుణ్‌జోష్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన రాంనర్సింహారెడ్డి ధర్మపురి సర్కిల్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో నూతన సీఐగా నరేష్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## కేయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య పి.మల్లారెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 (ప్రభాతవార్త) :



కేయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య పి.మల్లారెడ్డిని ఉపకులపతి ఆచార్య టి.రమేష్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య పి.మల్లారెడ్డి 2007లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. సీఎస్ఐఆర్‌యుజీసీ నెట్ ఉత్తీర్ణులై పీహెచ్‌డీ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 1998లో పూర్తిచేశారు. 2010లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. తైవాన్‌లో ఐదుసంవత్సరాలు, రెండునుంచి 2007వరకు పోస్ట్ డాక్టోరియల్ చేశారు. పరిశోధన నిమిత్తం యుఎస్ఎలో కొంతకాలం ఉండి 2000సంవత్సరంలో అమెరికా సాఫ్ట్వేర్ కంపెనీలో రెండుసంవత్సరాలు పనిచేశారు. మూడు సీఎస్ఐఆర్ యుజీసీ ప్రాజెక్టులను పూర్తిచేశారు. మల్లారెడ్డి పర్యవేక్షణలో 16మంది పీహెచ్‌డీ పూర్తిచేశారు. దాదాపు వంద వ్యాసాలు పీర్‌రివ్యూడ్ ఇంపాక్ట్ ఫ్యాక్టర్ స్కోపస్ ఎస్సీఐ జర్నలిస్టుల్లో ప్రచురితమైనాయి. కేయూ ఈసీ మెంబర్‌గా నాలుగు సంవత్సరాలుగా పనిచేశారు. పరీక్షల నియంత్రణ అధికారిగా, సైన్స్ డీన్‌గా ఉన్నారు. కాగా, మల్లారెడ్డికి 2022లో రాష్ట్ర బెస్ట్ టీచర్ అవార్డు కూడా పొందారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, జనవరి 31, (ప్రభాతవార్త)



గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ తిరుపతి, సర్పంచ్‌లు పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, ముకిరాల మధు వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలల డైరెక్టర్ వాహినిదేవికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

ఐనవోలు,(ప్రభాతవార్త)



బొల్లికుంట వాగ్దేవి కళాశాలల డైరెక్టర్ డాక్టర్ వాహినిదేవికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు దక్కింది. వాగ్దేవి కాలేజీలకు విద్యలో విజనరీ లీడర్ సేవలకుగాను అవార్డును యాంబిషన్స్ కెరీర్ కౌన్సెలర్స్ వారు ప్రకటించారు. ఈ సందర్భంగా వాహినిదేవి మాట్లాడుతూ అంకితభావం, దూరదృష్టి గల నాయకత్వం విద్యారంగంలో చెరగని ముద్ర వేసి ఈ అవార్డు అందుకునేలా చేసిందన్నారు.

# నాడు-నిన్న-నేడు.!

**- ఎమ్మెల్యే ఎవరైనా వారి వెంటే మేము**

**- పట్టణంలో ఆ నలుగురు నాయకుల తీరు..**

భూపాలపల్లి రూరల్, జనవరి 31, (ప్రభాతవార్త)

ఇప్పుడు మనం ఏ పార్టీలో ఉంటే ఏంటి.. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా.. ఎమ్మెల్యేగా ఎవరు గెలిచినా.. వారి వెంటే మేముంటాం అనే చందంగా ఆ నలుగురు నాయకులు వ్యవహరిస్తున్న తీరు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అధికారమే లక్ష్యంగా వారి రాజకీయ ప్రస్థానం సాగుతోంది. మునిసిపాలిటీలో వీలైతే కౌన్సిలర్‌గా పోటీకి దిగడం.. లేదంటే సిట్టింగ్ ఎమ్మెల్యేకు దగ్గర అనే పేరును సంపాదించడమే అనే చందంగా మారింది వారి తీరు. 2014లో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర తొలి శాసనసభాపతిగా వ్యవహరించిన సిరికొండ మధుసూదనాచారి హయాంలో ఆ నలుగురు సిరికొండ వెంటే ఉన్నారు. ఆ తదుపరి 2018లో సిరికొండ మధుసూదనాచారి ఓటమి చెందడం.. ఆ తరువాత కాంగ్రెస్ నుంచి గెలిచిన గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరడంతో సిరికొండ వర్గీయులంతా కొన్నాళ్లు తటస్థంగా ఉన్నారు. కానీ, ఆ నలుగురు మాత్రం గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి ఆయన హక్కున చేరి ఇన్నాళ్లు ఆయనకు ప్రధాన అనుచరులుగా ఉంటూ వచ్చారు. ఇక 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డి ఓటమిపాలయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గండ్ర సత్యనారాయణరావు అధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికలు జరిగి రెండు నెలలు గడవక ముందే మళ్లీ ఆ నలుగురు ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చెంతన చేరడం పట్ల ఓ వైపు నాయకులతో పాటు.. మరోవైపు ప్రజానీకం ముక్కున వేలేసుకుంటున్నారు.

## వాహనాలు పాడైతే రిపేర్ అవుతాయి..ప్రాణాలు పోతే తిరిగి రావు

**-చిట్యాల సిఐ దాసారపు వేణు చందర్**

**-ఆటో, జీప్ డ్రైవర్లకు అవగాహన సదస్సు**

చిట్యాల, జనవరి 31, (ప్రభాతవార్త)

ఆటో, జీపు, వ్యాన్‌ల డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని సీఐ దాసారపు వేణుచందర్ అన్నారు. మండలకేంద్రంలో వివిధ వాహనాలకు చెందిన డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ వేణుచందర్ మాట్లాడారు. డ్రైవర్లు మత్తు సేవించి వాహనాలు నడపరాదని ఆదేశించారు. అతివేగం వల్ల ఎంతోమంది డ్రైవర్లు ప్రాణాలను కోల్పోయి కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకున్న సంఘటనలను గుర్తు చేశారు. వాహనాలు పాడైతే పోతే తిరిగిరావని హితవు పలికారు. వాహనాల పరిమితికి మించి లోడ్లు చేసుకోరాదని, మూల మలుపుల వద్ద జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రమాదాలకు గురై ఎంతోమంది డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకున్న సంఘటనలను గుర్తు చేశారు. వాహనాలు పాడైతే రిపేర్ అవుతాయని, ప్రాణాలు పోతే తిరిగి రావని హితవు పలికారు. సీఐ వెంట ఎస్సై రమేష్, కానిస్టేబుల్స్, డ్రైవర్స్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

**-ఔదార్యాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు**

చిట్యాల, జనవరి 31, (ప్రభాతవార్త)



మండలకేంద్రానికి చెందిన బండి మురళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి దశదినకర్మ బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మృతుడి సహచరులు 2010-11బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. రూ.18,500నగదును విరాళంగా సేకరించి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండా సురేష్, ములుగురి రాకేష్, మైదం శ్రీకాంత్, గద్దం వెంకటేష్, ఇనుగోల సాయికుమార్, తంగళ్లపల్లి రాజకుమార్, ఆరెపల్లి గణేష్, శ్రీపతి రమణ, ఎండి నయీమ్ పాషా, ఎండి అక్బర్, మార్తనపల్లి రాజు, జంగాపల్లి రాకేష్, చిలుముల కృష్ణ, జన్నె అశోక్, దుగ్యాల సందీప్, సరిగొమ్ముల మహేష్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

**-స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం**

మండలకేంద్రానికి చెందిన బండా రాజు సోదరుడు మురళి ఇటీవల మృతి చెదగా రాజు స్నేహితులు వారికి చేదోడుగా నిలిచారు. 2005-06బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు రూ.10వేల నగదును అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పబ్బ ప్రవీణ్, నేపాలి రాకేస్, గురుకుంట్ల కిరణ్, బుర్ర రాము, జెట్టి రాము, ఉన్నారు.

## అభివృద్ధి కోసం అధికారులు అంకితభావంతో పని చేయాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ప్రభుత్వ ఆస్తుల వివరాలను సేకరించాలి**

**-రేషన్ బియ్యం అక్రమదందాపై ఉక్కుపాదం మోపాలి**

**-భూసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి**

చిట్యాల, జనవరి 31, (ప్రభాతవార్త)




మండల అభివృద్ధి కోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దావు వినోద్-వీరారెడ్డి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ, పీడి పురుషోత్తం, జడ్పీటీసీ గొర్రె సాగర్, డిడబ్ల్యుఓ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత వ్యవసాయం, పశు సంవర్ధక శాఖ, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, ఐకేపి, ఐసిడిఎస్, ఐబీ, రెవెన్యూ, విద్య శాఖలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. చిట్యాల, లక్ష్మీపురం తండా గ్రామాలలో ప్రభుత్వం నివేశన స్థలాలు కొనుగోలు చేసి ఇచ్చినప్పటికీ హద్దులు కేటాయించలేదని సర్పంచ్‌లు, ఎంపిటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే భూకేటాయింపుల విషయాన్ని వెంటనే పరిష్కరించాలని తాసీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వ చెరువుల శిఖాల భూములను కబ్జాలు చేసి ఆక్రమించుకొని అక్రమార్కులు సాగు చేసుకుంటున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని జూకల్, భావుసింగ్ పల్లి, అందుకుతండా గ్రామాల సర్పంచ్‌లు ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టారు. స్పందించిన ఎమ్మెల్యే ఆక్రమిత చెరువు శిఖాల భూముల వివరాలను సేకరించి రికార్డులు చేసుకోవాలని, వరద తాకిడికి గురై తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలని ఐబీ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ఐఎస్ఎల్ మరుగుదొడ్ల స్కాం భారీ మొత్తంలో జరిగిందని మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు బిల్లులు అందకుండా పోయాయని చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నిసార్లు నిరసన, దీక్షలు చేపట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి లబ్దిదారులకు బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే పీడిని కోరారు. పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి, మెమొంటోల్లను అందజేశారు. సమావేశంలో యంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఏఈలు అనిల్ కుమార్, తిరుపతి, ఏపిఓ అలీమ్, ఏపిఎం మంజుల, ఎంఈఓ రఘుపతి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# వెంకన్న సేవలు మరువలేనివి



మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త) మహబూబాబాద్ మున్సిపాలిటీలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన బోరింగ్ మెకానిక్ వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మెకానిక్ వెంకటేశ్వర్లు పదవి విరమణ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణితో కలిసి వెంకటేశ్వర్లు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనివార్యమన్నారు. వెంకటేశ్వర్లు నాటి గ్రామ పంచాయతీ నుండి నేటి మున్సిపాలిటీ వరకు బోరింగ్ మెకానిగ్‌గా విధులు నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించినప్పుడే ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎం.డి ఫరీద్, ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారధి, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, హరిసింగ్, డిఈ ఉపేందర్, ఏఈ సురేష్, టిపిఒ నవీన్, టివిఎస్ ప్రవీణ్, సింగు రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## యాసంగి పంటలకు క్రాప్ బుకింగ్ నమోదు చేయాలి



మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త) జిల్లాలో యాసంగి పంటలు సాగుచేయడం పూర్తి అయిందని అట్టి పంటలకు వెంటనే క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణతో కలసి మాట్లాడుతూ యాసంగిలో రైతులు సాగుచేసిన పంటలకు సర్వే నెంబర్ల వారిగా క్రాప్‌బుకింగ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లాలో 6600ఎకరాల ఆయిల్‌పామ్ సాగులో ఉందని ప్రతి ఎకరాన్ని సర్వే నెంబరు వారిగా నమోదు చేయాలన్నారు. పండ్లతోటలు, కూరగాయాల పంటలను కూడా క్రాప్‌బుకింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎడిఏ శోభన్‌బాబు, ఎడిఏ టెక్నికల్ రాజనరేందర్, ఎవో సారయ్య, అన్ని మండలాల ఎవోలు, ఎఈవోలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కురవి,జనవరి31,(ప్రభాతవార్త) మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి తోటి విద్యార్థులకు బోధించారు. ఆర్.జె.డిగా నక్షత్ర, డిఈవోగా సృజనబాయి, హెచ్.ఎంగా అక్షయ, జూనియర్ అసిస్టెంట్‌గా మనోజ్‌కుమార్, పిడిలుగా అనిత, ఆఫీస్ సబార్డినేట్‌గా చరణ్‌లు విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం వహీద్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవంలో చాత్రోపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వర్తించడం పట్ల మక్కువ ఏర్పడి భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని ఎంపిక చేసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడుతారన్నారు. ఈ సందర్భంగా నిర్వహణ కన్వీనర్‌గా పి.లక్ష్మయ్య, కో కన్వీనర్‌గా నర్సింహాచారి, శ్యామలాదేవి, జడ్జీలుగా మల్లికార్జున్, రవీందర్, విజయ్‌రాజ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జ్యోతి, వెంకటేశ్వర్లు, శ్రీధర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి ముఖ్యపాత్రులు సర్పంచులు



గార్ల, జనవరి31 (ప్రభాతవార్త): ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా కృషి చేయడమేకాక అభివృద్ధిలు సక్రమంగా వినియోగిస్తు గ్రామపంచాయితీ పరిధి గ్రామాల అభివృద్ధికి సర్పంచులది ఘనీయమైన పాత్ర పోషిస్తారని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, జడ్పిసిఈఓ రమాదేవి అన్నారు. 5సంవత్సరాల సర్పంచుల పదవీకాలం ముగిసి పోవడంతో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల వీడ్కోలు, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు అందించి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాలలో సిబ్బందితో పారిశుద్యం, పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవడం, పన్నుల వసూలు, శానిటేషన్, నర్సరీ, క్రీడాప్రాంగణాలు, స్మశానవాటికల నిర్మాణాలకు పూనుకొని ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించడమే పంచాయితీ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. 5సంవత్సరాల పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలు పంచాయితీలో నిలిచిపోతాయన్నారు. వారు పాటుపడిన అభివృద్ధి, అందించిన సేవలు అభినందనీయమన్నారు. 5సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధికి సహకరించిన ప్రజలు, వివిధ పార్టీల నాయకులకు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ రజని, సర్పంచులు అజ్మీర బన్సిలాల్, నూనావత్ జ్యోతినర్సింహ, భూక్య భారతి, భూక్య బుజ్జి, బాణోత్ ప్రవళిక, భూక్య మోతీలాల్, రత్నావత్ శంకర్, గంగావత్ రుక్మిణి, కుసిని బాబురావు, బాణోత్ శ్రీను, వట్టం జానకీరాణి, భూక్య రాంబాయి హరిలాల్, బాణోత్ లావణ్య శ్రీనివాస్, బాణోత్ ఉపాబాలునాయక్, మాళోత్ జ్యోతిశంకర్, భూక్య కమిలి, ఏఈ కిషోర్, పంచాయితీ కార్యదర్శులు, తదితరులున్నారు.

## ప్రజలకు సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలి



మరిపెడ,జనవరి31,(ప్రభాతవార్త) ప్రజలకు సేవ చేయడానికి పదవి అవసరం లేదని సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తున్నందున బుధవారం మండలంలోని గిరిపురం గ్రామ సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చిన్నా, పెద్ద, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా ఆపదలో ఉన్న వారికి సహాయం చేసు గుణాన్ని కలిగి ఉండాలన్నారు. అప్పుడే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాలాజీ, వెంకన్న, రెడ్డి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసి గాయపర్చిన కేసులో నలుగురికి జైలుశిక్ష,జరిమాన

మరిపెడ,జనవరి31,(ప్రభాతవార్త)



మండలంలోని ఆముదాల గడ్డ తండాకు చెందిన నలుగురికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఏడాది శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం2016లో ఆముదాల గడ్డతండాలో చెనులో ఉన్న వేపచెట్టును నరికిన విషయంలో ఆముదాల గడ్డతండాకు చెందిన మాలోతు తులస్య, జగన్, కస్య, సింగన్న, శంకర్‌లకు గొడవ జరుగగా ఆముదాల గడ్డ గ్రామానికి చెందిన మాలోతు తులిస్య 2016లో మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై జి.బాబులాల్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా కోర్టులో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన జడ్జి మట్ట సరిత ఎ1గా మాలోతు జగన్, ఎ2గా మాలోతు కస్య, ఎ3గా మాలోతు సింగన్న, ఎ4గా మాలోతు శంకర్‌లకు ఏడాది జైలుశిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. కోర్టు కానిస్టేబుల్ రామ్‌నారాయణను, డిఎస్పి వెంకటేశ్వరాబాబు, సిఐ రాజు, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించారు.

## 12న గార్లమండల నూతన ఎంపిపి ఎన్నిక

గార్ల, జనవరి31 (ప్రభాతవార్త): ఫిబ్రవరి12వ తేదిన మధ్యాహ్నం 2గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నూతన ఎంపిపి ఎన్నిక నిర్వహించంచడం జరుగుతుందని బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎలక్షన్ అధికారిణి ఎల్. అలివేలు వెల్లడించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు ఎంపిపిగా ఉన్న మూడ్ శివాజీచౌహన్ గత డిసెంబర్23న పదవికి రాజీనామా చేయడంతో ఎంపిక అనివార్యమైందని, రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈనెల12న నూతన ఎంపిపి ఎన్నిక నిబంధనల మేరకు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఎంపిపి ఎన్నిక విషయమై ముందస్తుగా ఎంపిటిసి సభ్యులకు సమాచారం అందించాలని, ఎన్నిక సంబంధింత ఏర్పాట్లు, తదితర అంశాలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసినట్లు ఆమె పెర్కొన్నారు. ఈకార్యక్రమం లో తహశీల్దార్ స్వాతిబిందు ఉన్నారు.

## మొక్కల పంపిణీ చేసిన వెంకటయ్య



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి31,(ప్రభాతవార్త) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంకు చెందిన రాయి వెంకటయ్య తన కుమారుడు జ్ఞాపకార్థం ఒక లక్ష వ్యయంతో అంటు మామిడి, కొబ్బరి, గులాబి మొక్కలను మొత్తంగా 700మొక్కలను హరితమిత్ర అవార్డు గ్రహీత ధైద వెంకన్నకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న చేతుల మీదుగా అట్టి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాబోయే భావి తరాల కోసం కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొక్కల రాజశేఖర్, ముస్తాఫా, సంపత్, దాట్ల వెంకటేశ్వర్లు, శ్రీను, సుగుణకర్, రాణి, వెంకటయ్య కటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రారంభం

మహబూబాబాద్‌రూరల్,జనవరి31,(ప్రభాతవార్త)



మండలంలోని సింగారం శివారు ఇస్లావత్ తండాకు ఎన్ఆర్ ఈజిఎస్ నిధుల కింద రూ. 20లక్షలు మంజూరు కాగా బుధవారం గ్రామ సర్పంచ్ బోద లక్ష్మణ్‌నాయక్ అట్టి నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బానోత్ శ్రీను, మంగమ్మ, బానోత్ మంగమ్మ, సురేష్, సేవాలాల్ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు భూనోత్ భాస్కర్‌నాయక్, బిచ్చతండా యూత్ నాయకులు శశినాయక్, గ్రామ పెద్దలు ఇస్లావత్ బాలు, ఇస్లావత్ వీరన్న, రాజు, వస్రాం, రామకోటి, జాని, రవి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థలదాత ఇస్లావత్ బాలును గ్రామ సర్పంచ్, ప్రజలు అభినందించారు.

# గొల్లకురుమల భూమిని తిరిగి అప్పగించాలి

**తరిగొప్పుల, జనవరి 31 (ప్రభాతవార్త) :**
గొల్లకురుమల భూమిని ధరణి లొసుగులతో అక్రమంగా ఎనిమిది ఎకరాల భూమిని పట్టా చేసుకున్నవారు వెంటనే తిరిగి ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సుగుణ అన్నారు. బుధవారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో విలేరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ శివారు అయన అబ్దుల్‌నాగారంలో 8ఎకరాల భూమిని ఖాతా చంద్రయ్య, ఖాతా సాయిలు, ఖాతా బాలయ్య, అబ్దుల్ నాగారం గ్రామానికిచెందిన వారు గొర్ల కాపరులకు 25మందికి అట్టి భూమిని అమ్మకం చేశారని,



అప్పటి నుంచి ఇప్పటివరకు గొల్లకురుమలు జీవాలను మేపుకుంటూ 25కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారన్నారు. కాగా, అట్టి భూమిని ధరణిలో లొసుగులతో వారి వారసులైన ఖాతా వెంకటేశ్, నరసింహారావు, వెంకటయ్య, భాస్కర్, పవణ్‌కళ్యాణ్, యాదగిరి అక్రమంగా పట్టా చేసుకొని గొల్లకురుమలను ఇబ్బంది పెడుతున్నారని, వీరిపై తగినచర్యలు తీసుకొని గల్లకురుమలకు న్యాయం జరిగే వరకు సీపీఐ పార్టీ నుంచి పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుంటి కుమారస్వామి, చికొండ పోషయ్య, ఏనుగుల వెంకటయ్య, కొమురయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రజాకవి గద్దర్ 75వ జయంతి వేడుక : మాలమహానాడు

**నెల్లికుదురు, జనవరి 31, (ప్రభాతవార్త)**



ప్రజాకవి, యుద్ధనౌకగా గుర్తింపు పొందిన దివంగత విప్లవ గీత రచయిత,గాయకుడు గద్దర్ 75వ జయంతి వేడుకను మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో జాతీయ మాలమహానాడు మండల శాఖ అధ్యక్షులు కారెం ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ మాలమహానాడు పోలిట్‌బ్యూరో చైర్మెన్ అశోధ భాస్కర్,మాలమహానాడు రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్‌లు మాట్లాడుతూ....ప్రజాకవిగా తెలంగాణ ఉద్యమం పురరుద్దరించడంతో గద్దర్ తన ఆటపాటలతో యావత్తు తెలంగాణ ప్రజలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడే విదంగా తోడ్పాటు చేసిన మహాగాయకుడు,ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు.గద్దర్ మొదటినుండి తెలంగాణ వాదే అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రజాఫ్రంట్‌ను స్థాపించారన్నారు.తెలంగాణ రాష్ట్రంకోసం జరుగుతున్న మహోజ్వల పోరాటంలో గద్దర్ రాసిన పాటల్లో 'అమ్మ తెలంగాణమా' 'పొడుస్తున్న పొద్దు' 'ఆమ్మా తెలంగాణ ఆకలికేకల గానమా' వంటి పాటలు బహుప్రజాదరణ పొందిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గద్దె శ్రీను,మద్దెల రమేష్,అద్దెంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీకాంత్,గార అనీల్,మయ్య వీరన్న,రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి

**తరిగొప్పుల, జనవరి 31 (ప్రభాతవార్త) :**



ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండలకేంద్రంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. తరిగొప్పులకు చెందిన కర్రె కోమల చంద్రయ్య పెద్దకుమారుడు బాలకృష్ణ(18) ట్రాక్టర్ మరమ్మతులు పనులు చేస్తుండగా ఒక్కసారిగా జాకీ పట్టుతప్పి డబ్బా మీదపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడని కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ మరణానికి ఎవరిపై అనుమానం లేదని, శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని దహనసంస్కారాలకు కుటుంబ సభ్యులకు అప్పగించి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సజావుగా మండల సర్వసభ్య సమావేశం

**పెద్దవంగర,జనవరి31,(ప్రభాతవార్త)**



మండల సర్వసభ్య సమావేశం బుధవారం సజావుగా సాగింది. ఎంపిడివో కార్యాలయంలోఎంపిపి ఈదురు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఎంపిపి రాజేశ్వరి మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి శ్రీరామ్‌జ్యోతిర్మయి, ఆర్.ఐ లస్కర్, ఎఈలు దయాకర్, పాష, ఎపివో బిందు, ఎపిఎం రమణాచారి, సర్పంచ్‌లు ప్రవీణ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, జలగం లక్ష్మి, చింతల భాస్కర్, వెనకదాసుల లక్ష్మి, కేతిరెడ్డి దీపికారెడ్డి, ఎంపిటిసిలు ఈరెంటి అనురాధ, ఎర్ర సబిత, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజాప్రతినిధులకు సన్మానం

**బచ్చన్నపేట, జనవరి 31 (ప్రభాతవార్త) :**



మండలంలోని నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్‌ల పదవీకాలం నేటితో ముగిసిపోవడంతో గ్రామానికి చెందిన జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ మానపేట రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కంద్రాజు మల్లేశ్ వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి దేవిప్రసాద్ ను శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అంతేగాకుండా వీరు పలువురు గ్రామ ప్రజాప్రతినిధులు గత ఐదు సంవత్సరాలుగా గ్రామానికి చేసిన సేవలను గుర్తుచేశారు. వీరి హయాంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడారు. కార్యక్రమంలో కారోబార్, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## కేయూలో పోలీస్ అభ్యర్థులకు సన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ రిక్రూట్‌మెంట్ ఫలితాలలో కేయూ ఫ్రీ కోచింగ్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 69మంది కానిస్టేబుల్స్ ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జెఎల్‌ఎం ఒకరూ ఎన్నికైనట్లు కోచింగ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ టి.నాగయ్య తెలిపారు. బుధవారం విశ్వవిద్యాలయ ఫ్రీ కోచింగ్ సంచాలకులు డాక్టర్ నాగయ్య అధ్యక్షతన భౌతికశాస్త్ర సెమినార్ హాల్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్ హాజరై విద్యార్థులను అభినందించారు. శ్రావణి పూజ, అజయ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఎంపికయ్యారని, ప్రస్తుతం శిక్షణలో ఉన్నారని, 30మంది కానిస్టేబుల్ అభ్యర్థులు ఒకరు జెఎల్‌ఎం అభ్యర్థి, సెట్ యూజీసీ నెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు ఈ సమావేశానికి హాజరయ్యారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్ మాట్లాడుతూ పోలీసుల ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటూ సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగాలన్నారు. కార్యక్రమానికి ఫిజిక్స్ విభాగ అధిపతి ఆచార్య శ్రీలత, ఆచార్య మంజుల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య తిరుమలాదేవి, డా.చిలువేరు రాజకుమార్, డా.ఆశీర్వాదం, హిమబిందు, భవాని, మానస, రాకేష్,తేజస్విని, సందీప్, రమ్య, గణేష్, ప్రసాద్ పాల్గొన్నారు.



## గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా మూలవెంకటేశ్వర్‌గౌడ్

**పాలకుర్తి, జనవరి 31 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలకేంద్రం గౌడ జనహక్కుల పోరాట సమితిరాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లోని రాష్ట్ర కారానయలయంలో రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించారు. పోలిట్‌బ్యూరో సభ్యులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన మూల వెంకటేశ్వర్లు గౌడ్‌ను నియమించారు. గత సంవత్సరాలుగా గౌడజాతికోసం గౌడ కార్మికులకోసం అనునిత్యం తెలంగాణలో వివిధ జిల్లాలు, మండలాల్లో గ్రామాలలో కార్మికుల కోసం కార్మికుల అభ్యున్నతికోసం నిరంతరం శ్రేయస్సుకోసం పనిచేస్తున్న వెంకటేశ్వర్లు గౌడ్‌ను పోలిట్‌బ్యూరో సభ్యులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికచేసిన గౌడ జనమక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, తెలంగాణ 33జిల్లాల అధ్యక్షులు అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

**పెద్దవంగర,జనవరి31,(ప్రభాతవార్త)**



మండలం లోని గంట్లకుంట గ్రామంలో స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్‌రావు, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయితో కలసి బుధవారం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అని గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరిరావు, ఎంపిటిసి ఈరెంటి అనురాధ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాష, మాజీ జెడ్పిఫ్లోర్‌లీడర్, వడ్డెకొత్తపల్లి సర్పంచ్ ప్రవీణ్‌రావు, జాటోతు నెహ్రూనాయక్, ముత్తినేని సోమన్న, ఎనగందుల స్వామి, చెరుకు సత్యం, ఎరుకల సమ్మయ్య, ఎరుకలి యాకయ్య, బండి లచ్చయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పగిడిద్దరాజు గుడిలో వసతులు కల్పించాలి



గంగారం, జనవరి 31, (ప్రభాతవార్త)

గంగారం మండలంలోని పూనుగొండ్లలో ఉన్న మేడారం మహాజాతరలో దేవతలుగా కొలిచే సమ్మక్కతల్లి భర్త పగిడిద్దరాజు ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, కనీస మౌలిక వసతులను కల్పించాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి కోరారు. పూనుగొండ్ల పగిడిద్దరాజు దేవాలయాన్ని తుడుందెబ్బ ప్రతినిధులు బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఈ సంవత్సరం కేటాయించిన నిధుల కంటే తక్కువ నిధులతో ఇక్కడ పనులు జరుగుతున్నాయని ఆలయ పూజారి తెలిపినట్లు యాదగిరి అన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 56 లక్షలు మంజూరు కాగా అందులో రూ.35 లక్షలు వేరే ప్రాంత పనులకు మళ్లించినట్లు తెలిసిందన్నారు. ఐటిడిఏ అధికారులు వెంటనే స్పందించి ఆలయం వద్ద స్నానపు గదులు, మంచినీటి పైపులైన్లు, విద్యుత్ సౌకర్యం, వాటర్‌ట్యాంకుల వద్ద ప్లాట్‌ఫామ్స్, మరుగుదొడ్లకు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. పగిడిద్దరాజును మేడారం తరలించే క్రమంలో దారి సరిగా లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు వెంకటరత్నం, వెంకన్న, గుడి పూజారులు పాల్గొన్నారు.




## జర్నలిస్టు కుటుంబానికి పలువురి పరామర్శ

గూడూరు, జనవరి 31, (ప్రభాతవార్త)



గూడూరు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చిలువుల సారంగాబాబు భార్య శోభారాణి అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా పలువురు జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించారు. విషయం తెలుసుకొని మరి కొందరు సోషల్‌మీడియా ద్వారా స్పందించి ఆర్థికసాయమందించారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శోభారాణి అప్పటి నుండి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. కాగా గూడూరు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ శోభారాణి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ. 3వేలు ఆర్థికసాయమందించారు. అనంతరం ఎంపిపి సుజాత, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం తదితరులు సారంగబాబును పరామర్శించి శోభారాణి మృతదేహం వద్ద నివాళులర్పించారు. మిత్రులు, బంధువుల కన్నీటి వీడ్కోలు మధ్య అదేరోజు సాయంత్రం శోభారాని అంత్యక్రియలు నిర్వహించారు.

# ప్రొ.కోదండరామ్‌ను అడ్డుకోవడం ద్వారా ప్రజలకు శాశ్వతంగా దూరం

**- పాస్ రాష్ట్ర అధ్యక్షులు డా.సంగని మల్లేశ్వర్**

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 (ప్రభాతవార్త) :

తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రొ.కోదండరాం శాసనమండలిలో అడుగుపెట్టకుండా అడ్డుకుంటే తెలంగాణ ప్రజల విశ్వాసం శాశ్వతంగా కోల్పోతారని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డా.సంగని మల్లేశ్వర్ అన్నారు. బుధవారం కేయూలో పాస్ ఆధ్వర్యంలో



రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఉద్యమ నేత ప్రొ.కోదండరాం నియామకాన్ని అడ్డుకునే కుట్రలను వ్యతిరేకిస్తూ పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డా.సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రధాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ వి.శివనాగయ్య, డాక్టర్ జి.శంకర్, పి.వెంకన్న, ఎస్.శివకృష్ణ, ఎస్.సాయిప్రమోద్, ఎ.అన్నపూర్ణ పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే

గూడూరు, జనవరి 31, (ప్రభాతవార్త)




సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈనెల 31న గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సభ సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, పలువురు ఎంపిటిసి సభ్యులు సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. మండల పరిషత్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఈ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావుతో పాటు ఒకరిద్దరు మినహా సభకు హాజరైన సర్పంచ్‌లందరికీ శాలువాలు కప్పి, గులాబీపూలు అందజేసి అభినందనలు తెలిపారు. ఎంపిడిఓ రోజా రాణి, సూపరిండెంట్ కరణ్‌సింగ్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రెండున్నరేళ్లుగా డివిజన్‌పై పాలకులు బల్దియా వివక్షత..!

**- అరకొర నిధులతో కుంటుపడ్డ డివిజన్ అభివృద్ధి**

**- సొంత ఖర్చులతోనే డివిజన్‌లో మరమ్మతు పనులు**

**-సహకరించాలని మొరపెట్టుకున్నా పట్టించుకోని బల్దియా**

**- నమ్ముకున్న ప్రజలకోసమే ఈ పదవన్న కార్పోరేటర్**

కలెక్టరేట్ (మట్టెవాడ), జనవరి 31 (ప్రభాతవార్త) :

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 28 డివిజన్ గత రెండున్నరేళ్లుగా పూర్తి వివక్షతకు గురైందని స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్ అసహనం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో డివిజన్‌లో శంకుస్థాపనలు, కొబ్బరికాయలు కొట్టడం తప్ప చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి గానీ అలాగే బల్దియా నుంచి నిధులు కేటాయించిన పాపాన పోలేదని వాపోయారు. డివిజన్‌లో అరకొర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో రెండున్నర సంవత్సరాలుగా స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుంటుపడ్డ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వంతోపాటు బల్దియాకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. అదేవిధంగా 2021-23 సంవత్సరాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్దఎత్తున వరదలు వచ్చినప్పుడు డివిజన్‌లోని



ఎన్‌టీఆర్ నగర్, సంతోషిమాత కాలనీ-2 కాలనీవాసులు అనేకమంది నిరాశ్రయులు కాగా భారీస్థాయిలో ఆస్తినష్టం వాటిల్లింది. ఆసమయంలో కూడా ఇటు ప్రభుత్వం నుంచి కానీ బల్దియా నుంచి కానీ ఎటువంటి సహాయ సహకారాలు అందకపోవడం విచారకరమన్నారు. ఆ సమయంలో స్థానిక ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా ప్రజలకు సుమారు 18లక్షలు తమ సొంతఖర్చులతోపాటు సంతోషమాత గార్డెన్ యాజమాన్యం అలాగే మార్వాడి రాందేవ్ బాబా మందిరం వారి వ్యాపారస్తులు, సన్నిహితులు సహాయ సహకారాలతో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి భోజన వసతులు, సేవాది కార్యక్రమాలతోపాటు వస్త్రాలను అందించారని గుర్తుచేశారు. ముఖ్యంగా బల్దియాకు డివిజన్‌లోనే అత్యధికంగా బడా వాణిజ్య వ్యాపారాలు ఉండగా వాటినుంచి అనేక విధాలుగా అత్యంత ఎక్కువ ఆదాయం వస్తుందని, అయినా అధికారుల నుంచి పాలకుల వరకు చూపించిన వివక్షతతోపాటు నిర్లక్ష్యం కారణంగా స్థానిక కార్పోరేటర్‌గా తామే కాదు స్థానిక ప్రజలు కూడా విసిగి పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. డివిజన్ ప్రజల ఇబ్బందులు చూడలేక సుమారు రెండున్నర లక్షల సొంతడబ్బు వెచ్చించి 12మోరీల వద్ద డ్రైన్‌పనులు, ఎల్లంబజార్‌లోని దూదేకుల వీధిలో నల్లా హౌస్ ఏర్పాటు, బట్టలబజార్, పిన్నవారి వీధి, ఫ్లైఓవర్ పై, పిన్నవారి వీధిలోని సీసీరోడ్లకు ప్యాచ్‌వర్క్‌లతోపాటు మెయిన్‌రోడ్డుకు కలిసే సీసీరోడ్లకు రాంప్ మరమ్మతులను తామే స్వయంగా చేయించడం జరిగిందన్నారు. స్మార్ట్‌సిటి పనుల్లో భాగంగా పాతబీటు బజారు, వరంగల్‌చౌరస్తాలో పనులు జరుగుతున్న కారణంగా వాటర్‌పైప్‌లైన్లు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. డివిజన్‌లో 8నుంచి 10వీధులలో సీసీరోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బల్దినుంచి అత్యవసర పనుల కోసం నిధులు కేటాయించాలని బల్దియా కమిషనర్‌ను కోరారు. వచ్చే వర్షాకాలంలోపైనా ముంపు ప్రాంతాలకు అండర్ డ్రైనేజీతోపాటు వరదల కారణంగా ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని బల్దియా అధికారులను ప్రజలపక్షాన కోరుతున్నామన్నారు. గతంలో సుమారు రూ. 3.50కోట్ల అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు పెట్టి మరీ పనులు ప్రారంభించకుండా అధికారులు డివిజన్‌పై నిర్లక్ష్యం వహించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. భారీ వర్షాలకు 28,29, 11డివిజన్లలో కోట్లరూపాయల ఆస్తినష్టం జరిగినా పట్టించుకున్న పాపాన పోలేదన్న మాట వాస్తవం కాదా అన్నారు. గత ప్రభుత్వం ద్వారా కానీ జీడబ్ల్యుఎంసీ నుంచి కానీ ఇప్పటివరకు ఎటువంటి సాయం అందలేదని, ఇప్పటికైనా ఈసంవత్సరం రాబోయే వర్షాకాలం దృష్టిలోపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యతీసుకుని జీడబ్ల్యుఎంసీ నుంచి నివేదిక తెప్పించుకుని రానున్న ఎంపీ ఎలక్షన్ కోడ్ రాకముందే నిధులు మంజూరు చేసి డివిజన్‌లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.

## గంగారం మండల ప్రత్యేకాధికారులు వీరే

గంగారం, జనవరి 31, (ప్రభాతవార్త)

సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో గంగారం మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. గంగారం గ్రామ పంచాయతికి ఎంపిఓ ఎ సత్యనారాయణ, బావురుగొండకు ఎఫ్ఎస్ఓ బి లక్ష్మణ్, చింతగూడెంకు ఎఫ్ఆర్వో డి సతీష్, దుబ్బగూడెంకు ఎఇఓ ఎం కిషోర్, జంగాలపల్లికి ఎఫ్ఎస్ఓ రాందాసు, కామారంకు తహసీల్దార్ రాము, కొడిశెలమిట్టకు డిటి పద్మావతి, కోమట్లగూడెంకు ఎంపిడిఓ అపర్ణ, మడగూడకు ఎఇఓ మునిప్రసాద్, మర్రిగూడెంకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, పూనుగొండ్లకు ఎఇఓ ఎండి అంకుసలీ, తిరుమలగండికి ఎఇ విజయలను నియమించినట్లు అధికారులు తెలిపారు.

# పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-ఉపాధ్యాయుల బోధన పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్**

**-పదవ విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్**

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*

మొదటి పేజీ తరువాయి





పదో తరగతి విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జిల్లాలోని కాటారం మండలంలో జిల్లా కలెక్టర్ బుధవారం పర్యటించారు. అంకుషాపూర్ గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ వాటిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని పర్యవేక్షించారు. రెయిన్ వాటర్ హార్వేస్టింగ్‌లో భాగంగా పండి స్తున్న కూర గాయ చెట్లను పరిశీ లించి చిన్న పిల్లలకు అందిస్తున్న పోషకాహార వివరాలను అడిగి తెలు సుకొని అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి కాటారం మండలకేంద్రంలో గల కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో డ్రైనేజీ వ్యవస్థ పాడై దుర్వాసన వస్తుందని తెలుసుకొని వెంటనే వాటి మరమ్మతులకు కావలసిని అంచనాలను తయారు చేసి ప్రతిపాదనలు అందజేస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఖాళీస్థలంలో మొలిచిన పిచ్చి గడ్డి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, గణితం, భౌతిక శాస్త్రాన్ని బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి నుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటి నుండి పదవ తరగతి సెలబస్‌పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, తాసీల్దార్ నాగరాజు, సెక్టోరియల్ అధికారి కిషన్ రావు, ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు తగిన గౌరవ, ప్రాముఖ్యత ఇవ్వాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



వృద్ధులకు తగిన గౌరవం, ప్రాముఖ్యను ఇవ్వాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం మనందరి బాధ్యత అని అన్నారు. వృద్ధులు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు, వృద్ధుల గౌరవం, ప్రాముఖ్యత తెలిపేలా సంస్కార్ వికాస్ యోజన కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల కోసం పనిచేసే ప్రతి కార్యాలయాన్ని ప్రతి నెల తనిఖీ చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు కేటాయించిన సీట్లలో వారిని కూర్చునే విధంగా ఆయా బస్సు డ్రైవర్లు, కండక్టర్లు బాధ్యత తీసుకునేలా డిపో మేనేజర్లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పునరావాస కేంద్రాల్లో ప్రతి ఎంట్రీని తప్పనిసరిగా నమోదు చేయాలని, వారి స్థితిగతులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీఓ రమేష్, మెప్మా పీడీ బద్రు నాయక్, జిల్లా సంక్షేమ అధికారి మధు రిమ, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాశ్రీ, జిల్లా హాస్పిటల్ సర్వీస్ అధికారి గౌతమ్‌చౌహాన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, డిప్యూటీ ఆర్ఎం మాధవరెడ్డి, డీఎవో విజయ లక్ష్మి, రిటైర్డ్ డీఎస్పి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామెర నర్సయ్య, ప్రధాన కార్యదర్శి యుగేందర్, అనురాగ్, హెల్పింగ్ సొసైటి చైర్ పర్సన్ అనితారెడ్డి, వివిధ శాఖల అధికారులతో పాటు సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సారలమ్మ గుడి పనులు ప్రగతిలోకి రావాలి

**-అధికారులు ఆలస్యం చేస్తే బాధ్యత మీదే**

**-అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**

**-సమ్మక్క సారలమ్మ పండుగకు పనులన్ని ఒకే విధంగా ఉండాలి**

**-ఎండోమెంట్ అధికారులు వివక్షత చూడకుండా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*మేడారం, ప్రభాతవార్త :*



మహాజాతర సమీపిస్తున్నందున భక్తుల రద్దీ పెరుగుతుందని ఈ క్రమంలో కన్నెపెల్లిలోని సారలమ్మగుడికి మొక్కుల కోసం భక్తులు బాగా వస్తున్నారని, వారి సౌకర్యాల కోసం ఏర్పాట్లను ప్రగతిలోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రెండు రోజులుగా కన్నెపెల్లిని సందర్శించి సారలమ్మ గుడి పనులను పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికి అధికారులు పనుల భాగంలో వెనుకబాటు తనమే ఉంటుందన్నారు. కన్నెపెల్లిలోని సారలమ్మ పూజారుల సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలన్నారు. సమ్మక్క గుడి పనులతో భాగంగా సారలమ్మ గుడి పనులను కూడా అదే రీతిలో అభివృద్ధి చేయాలన్నారు. ఎండోమెంట్ అధికారులతో పలు విషయాలను చర్చించారు. అధికారులు ఆలస్యం చేస్తే బాధ్యత మీదేనని అన్నారు. భక్తుల రద్దీ పెరుగుతున్నందున దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు కన్నెపెల్లిలోని సారలమ్మ గుడి ఆవరణలో విడిది చేస్తారని, హైమాస్ లైట్ల ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. త్రాగునీరు మరుగుదొడ్ల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండోమెంట్ వివక్షత చూపకుండా అధికారుల దగ్గరుండి పనులను చూడాలని అన్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటిడిఏ పీవో అంకిత్,ఏపీవో వసంత్‌కుమార్, ఎండోమెంట్ ఈవో రాజేందర్, సారలమ్మ పూజారులు, గ్రామస్తులు ఉన్నారు.

# సదరం ప్రతాలకు స్లాట్ బుకింగ్

*మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త*

జిల్లాలో సదరం ధృవపత్రాలకు అర్హులైన వారు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఫిబ్రవరి 7,28 తేదీలలో మీసేవ కేంద్రానికి వెళ్లి స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ముందుగా ఆయా మండలాల పరిధిలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. 7వ తేదిన 150మంది, 28వ తేదీన 150మంది స్లాట్ బుక్ చేసుకోవా లన్నారు. సదరం సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు 150 మంది ఫిబ్రవరి 14వ తేదీన తిరిగి రెన్యువల్ చేసుకోవాలన్నారు. 300 కొత్తవి, 150రెన్యువల్ మొత్తంగా 450స్లాట్ బుకింగ్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త*



గతంలో కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన జాతీయ రహదారుల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 163జి వరంగల్ నుండి ఖమ్మం వరకు, 365ఏ కురవి నుండి ఖమ్మం వరకు, 930పి తొర్రూరు నుండి బయ్యారం నెహ్రూనగర్ వరకు చేపడుతున్న జాతీయ రహదారుల పనులు, రైల్వే థర్డ్‌లైన్ కొరకు భూసేకరణ, నష్టపరిహారం, కురవి గార్ల మండలాల ఆర్ఓబి పనుల నీటిపారుదల శాఖ ద్వారా పెద్దవంగర మండలం పోచంపల్లిలో చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం పనులు, 14వ ప్యాకేజి కింద చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు, ఎస్సారెస్పి సెకండ్‌స్టేజ్ పనులలో భూసేకరణ పూర్తిచేసి నష్టపరిహారం త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, రోడ్లభవనాల శాఖ అధికారి తానేశ్వర్, జాతీయ రహదారుల అధికారి యుగంధర్, నీటిపారుదల శాఖ అధికారి వెంకన్న, కలెక్టరేట్ సెక్షన్ అధికారి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్**

*మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త*



జిల్లాలో ఆయా పోలీస్‌స్టేషన్‌లలో ఉన్న పెండింగ్ కేసులను త్వరి తగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్‌జి పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో అరెస్ట్ అయిన నిందితుల కేసులు వాటి స్థితిగతులు, పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరాతీసి కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌ల వారిగా యు.ఐ కేసులు తగ్గించు కోవాలని, నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకరావాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాధాలు, 174సెక్షన్ తదితర కేసు లపై సమీక్షించారు. గంజాయి వంటి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకొని ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, డీఎస్పిలు, సిఐలు, ఎస్సైలు, డీసిఆర్బి, ఐటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పెంపు

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో విధించిన గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారి చేసింది. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. బైక్, ఆటోలకు 80 శాతం ఆర్టీసీ బస్సులకు 90 శాతం ఇతర వస్తువులకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించిందన్నారు.